# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 314, | పేజీలు -12 | గురువారం - 18 - సెప్టెంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ‘మెలోడీ’ స్నేహం.. మోదీకి ఇటలీ ప్రధాని స్పెషల్ బర్త్ డే విషెస్

### ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఇటలీ ప్రధాని మెలోనీ విషెస్




- మోదీ బలం, సంకల్పం స్ఫూర్తిదాయకమని ఎక్స్‌లో పోస్ట్
- ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడాలని ఆకాంక్ష
- సోషల్ మీడియాలో తరచూ ట్రెండ్ అవుతున్న ‘మెలోడీ’ హ్యాష్‌ట్యాగ్
- ఇటీవలే ఫోన్‌లో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చించుకున్న ఇరు నేతలు

## ట్రంప్ కు మరో షాక్..

## భారత్‌కు రానున్న యూకే ప్రధాని స్టార్మర్

అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించనున్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్




- ముంబైలో జరగనున్న ఫిన్‌టెక్ సదస్సులో పాల్గొనే అవకాశం
- ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల బలోపేతమే లక్ష్యం



## నెల్లూరు జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి

- నెల్లూరు జిల్లా సంగం మండలం పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- టిప్పర్, కారు ఢీకొని ఏడుగురు అక్కడికక్కడే మృతి
- మృతుల్లో ఓ చిన్నారి కూడా.. పెరమనలో విషాదఛాయలు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు
- బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని అధికారులకు ఆదేశం

## క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో రాష్ట్ర రూపురేఖల మార్పు ఖాయం

ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలు ఇవే!: లండన్ లో నారా లోకేశ్

- గడిచిన 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు
- చంద్రబాబు వల్లే ఇది సాధ్యమైందని వెల్లడి
- ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశాలు
- పరిశ్రమల ఏర్పాటుకు అవరోధంగా ఉన్న నిబంధనల సరళీకరణ
- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు-2025

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార నిర్వహణ వేగాన్ని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తున్నామని, దీనికి నిదర్శనంగానే గడిచిన




15 నెలల్లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు సాధించగలిగామని రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో మిగతా..2లో

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

## తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలి

- తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం
- ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేస్తున్న అభివృద్ధిలో కలిసిరండి
- ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది
- మా సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలి
- 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది
- ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే ‘తెలంగాణ రైజింగ్ 2047’




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఆవిష్కృతమైన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి సాధించుకోకపోతే భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసిన వారిగా మిగిలిపోతామని అన్నారు. “తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం. అందుకు అందరం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఈ తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం. ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం మిగతా..2లో

ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. “ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు.





## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

### హైదరాబాద్ విమోచనంపై నరేంద్ర మోదీ వ్యాఖ్యలు

- సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పం వల్లే హైదరాబాద్ విలీనం సాధ్యమైందని వెల్లడి
- గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని దశాబ్దాలుగా విస్మరించాయని విమర్శ
- తమ ప్రభుత్వం వచ్చాకే ఈ వేడుకను చిరస్మరణీయం చేసిందని వ్యాఖ్య

హైదరాబాద్ : హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. మిగతా..2లో



## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

తొలి ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందించిన టీటీడీ

## సాయుధ పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొందాం




- జాతీయ సమైక్యతా దినోత్సవం రోజున కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వానివి నియంతృత్వ పోకడలని తీవ్ర విమర్శ
- గ్రూప్-1, రైతుల సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ

## ఘోర ప్రమాదం

కారును ఢీ కొట్టిన టిప్పర్.. నెల్లూరు జిల్లాలో ఏడుగురు దుర్మరణం




ఈ ప్రమాదంలో ఓ చిన్నారితో పాటు ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం

టిప్పర్ కింద చిక్కుకోవడంతో కారులోని ప్రయాణికుల శరీరాలు నుజ్జునుజ్జయ్యాయి




## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

- రాష్ట్ర కార్యవర్గంలో ఎవరెవరు ఉన్నారంటే..!
- తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన
- ‘తెలంగాణ రాజ్యాధికార పార్టీ’ (టీఆర్పీ)గా నామకరణం
- పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న
- అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

## నిజాం పాలనలో రజాకార్లు చేసిన దారుణాలు అన్నీ ఇన్నీ కాదు

### తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్

- సైనిక అమరవీరుల స్తూపానికి, పటేల్ విగ్రహానికి నివాళులర్పించిన కేంద్ర మంత్రి
- నిజాం పాలనలో రజాకార్ల దారుణాలపై ప్రజలు తిరగబడిన చారిత్రాత్మక ఘట్టమని వ్యాఖ్య



హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైనిక అమరవీరుల స్తూపానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మిగతా..2లో

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించాలని కోరుతున్నా

- ★ విశాఖలో ‘స్వస్త్ నారీ’ కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- ★ హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం అన్న చంద్రబాబు
- ★ మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఉద్ఘాటన
- ★ ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అని ప్రకటన




ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం” అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ‘స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్’ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.

మహిళల ఆరోగ్యానికే పెద్దపీట

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. “మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి” అని మిగతా..2లో

# 'మెలోడీ' స్నేహం.. మోదీకి ఇటలీ ప్రధాని స్పెషల్ బర్త్ డే విషెస్

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాని మోదీతో ఉన్న ఒక ఫొటోను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పంచుకుంటూ, ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. "భారత ప్రధాని నరేంద్ర మోదీకి 75వ పుట్టినరోజు శుభాకాంక్షలు. కోట్లాది మంది ప్రజలను నడిపించడంలో ఆయన బలం, సంకల్పం, సామర్థ్యం ఎంతో స్ఫూర్తిదాయకం. భారత్‌ను ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడానికి, మన దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆయనకు మంచి ఆరోగ్యం, శక్తి లభించాలని ఆకాంక్షిస్తున్నాను" అని మెలోనీ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రధాని మోదీ, మెలోనీ మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలు గత కొంతకాలంగా అంతర్జాతీయ వేదికలపై, సోషల్ మీడియాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వీరిద్దరి పేర్లను కలుపుతూ నెటిజన్లు సృష్టించిన 'మెలోడీ' అనే హ్యాష్‌ట్యాగ్ తరచుగా ట్రెండింగ్‌లో ఉండటం విశేషం. ఈ నెల 10న ఇద్దరు నేతలు ఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా భారత్-ఇటలీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవాలని వారు పునరుద్ఘాటించారు. 2026లో భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు మెలోనీ తన పూర్తి మద్దతును ప్రకటించారు. అలాగే, భారత్-యూరోపియన్ యూనియన్ వాణిజ్య ఒప్పందం, ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈఈసీ) వంటి కీలక అంశాలపై కూడా వీరి మధ్య చర్చ జరిగింది. ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారం అవసరమని ఇద్దరు నేతలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్‌లో కెనడాలో జరిగిన 51వ జీ7 సదస్సులో కూడా మోదీ, మెలోనీ సమావేశమై ఇరు దేశాల స్నేహాన్ని మరింత పటిష్ఠం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# ట్రంప్ కు మరో షాక్.. భారత్‌కు రానున్న యూకే ప్రధాని స్టార్మర్

ఢిల్లీ: భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. ఇదే సమయంలో భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పలు విధాల యత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు షాక్ తగలబోతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ నెలలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా ముంబైలో జరిగే ప్రతిష్టాత్మక ఫిన్‌టెక్ సదస్సులో ఆయన పాల్గొంటారని తెలుస్తోంది. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ లండన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటనలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , ఫిన్‌టెక్ రంగంలో సహకారంపై కీలక చర్చలు జరిగాయి. ఆ చర్చలకు కొనసాగింపుగా, ఒప్పందాలను మరింత పటిష్ఠం చేసేందుకే స్టార్మర్ భారత్‌కు రానున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ పర్యటన వేసవిలోనే జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. దీంతో అక్టోబర్ చివరి నాటికి పర్యటన ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా ప్రధాని మోదీ, స్టార్మర్ పలుమార్లు సమావేశమయ్యారు. గత జూలైలో మోదీ లండన్ పర్యటన సందర్భంగా బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్-3తో కూడా భేటీ అయ్యారు. ఆ సమయంలో మోదీ గౌరవార్థం కింగ్ చార్లెస్ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాధినేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్మర్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# నెల్లూరు జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి

అమరావతి: నెల్లూరు జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఓ టిప్పర్ లారీ అదుపుతప్పి కారును ఢీకొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఓ చిన్నారి కూడా మృత్యువాత పడటం అందరినీ కలచివేస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే, సంగం మండలం పెరమన సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో వెళు తున్న కారును ఎదురుగా వస్తున్న టిప్పర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉండటంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. నెల్లూరు జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై ఆయన బుధవారం ఓ ప్రకటన ద్వారా స్పందించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు తనకు వివరించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక, కంకర రవాణా చేసే వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇసుక, కంకర తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో, రాంగ్ రూట్లలో వెళుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన సూచించారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

తిరుపతి: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబును తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లాంఛనంగా ఆహ్వానించింది. త్వరలో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల తొలి ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని బృందం బుధవారం నాడు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిసింది. ఈ బృందంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యురాలు జానకీదేవి ఉన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం వేద పండితులు సీఎంకు వేదాశీర్వచనాలు పలికారు. ఈ భేటీ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సీఎంకు వివరించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న చర్యలు, కల్పిస్తున్న సదుపాయాలతో పాటు, ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలోని కీలక నిర్ణయాలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ ఏడాది శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24న ప్రారంభమై అక్టోబర్ 2 వరకు వైభవంగా జరగనున్నాయి.

# సాయుధ పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొందాం

హైదరాబాద్: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణులతో వ్యవహరిస్తోందని, ఈ పోకడలను తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదుర్కోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ అంటేనే త్యాగాలకు, పోరాటాలకు చిరునామా అని కేటీఆర్ అన్నారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు లక్షలాది మంది పోరాడితే, వేలాది మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల స్ఫూర్తితోనే నేటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, రావి నారాయణరెడ్డి వంటి ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి వినమ్రంగా నివాళులర్పించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. గ్రూప్-1 పోస్టుల భర్తీ విషయంలో విఫలమై, నిరసన తెలుపుతున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకోకుండా, ప్రభుత్వం ఒలింపిక్స్ వంటి ఇతర అంశాలపై దృష్టి సారిస్తోందని ఎద్దేవా చేశారు. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఎదుర్కొని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మళ్లీ సంక్షేమ, రైతు రాజ్యం తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17ను కొందరు విమోచనం, మరికొందరు విలీనం అంటున్నారని, కానీ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్యంలోకి సమైక్యమైన రోజు కాబట్టే తాము 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా పాటిస్తున్నామని ఆయన వివరించారు.

# ఘోర ప్రమాదం

## కారును ఢీ కొట్టిన టిప్పర్.. నెల్లూరు జిల్లాలో ఏడుగురు దుర్మరణం

నెల్లూరు: రాంగ్ రూట్ లో దూసుకు వచ్చిన ఓ టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీ కొట్టింది. దీంతో కారులోని ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో బుధవారం ఉదయం చోటుచేసుకుందీ ఘోర ప్రమాదం. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళుతుండగా, టిప్పర్ రాంగ్ రూట్ లో వేగంగా రావటం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. కారును ఢీకొట్టిన అనంతరం టిప్పర్ కొంత దూరం వరకు కారును ఈడ్చుకెళ్లిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఓ చిన్నారితో పాటు ఏడుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారని విచారం వ్యక్తం చేశారు. టిప్పర్ కింద చిక్కుకోవడంతో కారులోని ప్రయాణికుల శరీరాలు నుజ్జునుజ్జయ్యాయని పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

హైదరాబాద్: తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో రాష్ట్ర రూపురేఖల మార్పు ఖాయం

మొదటి పేజి తరువాయి

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'భాగస్వామ్య సదస్సు - 2025'కు ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు లండన్‌లో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ - యూకే బిజినెస్ ఫోరం' రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది, మాకు సుస్థిరమైన, నిరూపితమైన నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఆయన అనుభవం ఇప్పుడు నవ్యాంధ్రకు దిక్సూచిగా మారింది" అని తెలిపారు. రెండో అంశం వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యత ఇవ్వడమని, దీనికి ఉదాహరణగా ఆర్సెలర్ మిట్టల్ సంస్థ విషయాన్ని ప్రస్తావించారు. "భారత్‌లోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలర్ మిట్టల్ సంస్థ, తమకు ఎదురైన మూడు సమస్యలను మా దృష్టికి తీసుకురాగా, కేవలం 12 గంటల్లోనే వాటిని పరిష్కరించాం. అందుకే వారు నవంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు" అని వివరించారు. మూడో అంశం, తమ ప్రభుత్వంలో యువ నాయకత్వం ఎక్కువగా ఉండటమని, మంత్రుల్లో 17 మంది కొత్తవారేనని, స్టార్టప్ ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశంలో మరే రాష్ట్రం ఇంత సాహసోపేతమైన హామీ ఇవ్వలేదని లోకేశ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే కీలక ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "దక్షిణ ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రానుంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖలో డేటా సిటీ ఏర్పాటుతో రాష్ట్ర రూపురేఖలే మారిపోతాయి. ముంబై కంటే రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖకు రానున్నాయి" అని తెలిపారు. ఐటీ విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకున్నట్టే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీనికోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఏఐని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తయారుచేయడానికి అక్టోబర్‌లో 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు అడ్డంకిగా ఉన్న నిబంధనలను సరళీకృతం చేస్తున్నామని, ఇందులో భాగంగా కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా ట్యాక్స్ వంటి అంశాలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన సూచనలను కేవలం 45 రోజుల్లోనే అమలు చేశామని లోకేశ్ గుర్తుచేశారు. రాష్ట్రంలో 5,000 ఎకరాల్లో స్పేస్ సిటీ నిర్మించబోతున్నామని, ఇందులో భాగంగా 'స్కైరూట్' సంస్థకు వారం రోజుల్లోనే 300 ఎకరాలు కేటాయించామని తెలిపారు. విజన్ - 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్ మహీంద్రా యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలకు చెందిన 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి

మొదటి పేజి తరువాయి



సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది. భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది" అని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. "భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు" అని మోదీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు

## నిజాం పాలనలో రజాకార్లు చేసిన

# దారుణాలు అన్నీ ఇన్నీ కాదు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ, నిజాం పాలనలో రజాకార్ల దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసిన చారిత్రాత్మక సందర్భానికి సెప్టెంబర్ 17వ తేదీ ఒక గుర్తుగా నిలుస్తుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సమర్థ నాయకత్వం కారణంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని ఆయన గుర్తుచేశారు. నిజాం పాలనలో రజాకార్లు పాల్పడిన అకృత్యాలు అసంఖ్యాకమని, వారి ఆగడాలతో విసిగిపోయిన ప్రజలు తిరుగుబాటు చేశారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, ఆనాడు నిజాం రాజు ఓటమిని అంగీకరించి సర్దార్ పటేల్ ముందు తలవంచారని ఆయన గుర్తు చేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అనేక రాజ్యాలు ఉండటం వల్ల దేశ సమైక్యతకు ఆటంకం ఏర్పడిందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. అయితే, అఖండ భారత్ నినాదంతో సర్దార్ పటేల్ ముందుకు సాగి సంస్థానాలను విలీనం చేశారని ఆయన కొనియాడారు.

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం

# తగ్గించాలని కోరుతున్నా

మొదటి పేజి తరువాయి

అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

విశాఖపై వరాల జల్లు

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మధ్యతరగతికి ఉపశమనం కల్పించేలా

# జీఎస్టీ సంస్కరణలు: నిర్మలా సీతారామన్

విశాఖపట్నం: దేశంలోని 140 కోట్ల మందికి వర్తించే జీఎస్టీ పై పెద్ద నిర్ణయం తీసుకున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు ఈనెల 22 నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. విశాఖపట్నంలోని మధురవాడలో జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "ఇప్పటికే అనేక రంగాల్లో జీఎస్టీ ప్రయోజనాలు చేకూరాయి. నాలుగు శ్లాబ్‌ల నుంచి రెండు శ్లాబ్‌లకు తగ్గించాం. 12 శాతంలో ఉండే వస్తువులు దాదాపు 99 శాతం 5 శాతం శ్లాబ్ పరిధిలోకి తీసుకొచ్చాం. 28 శాతం శ్లాబ్‌లో ఉండే సిమెంట్ సహా 90 శాతం వస్తువులు 18 శాతం శ్లాబ్ పరిధిలోకి తెచ్చాం. 2017కు ముందు 17 రకాల పన్నులు ఉండేవి.. వాటిపై 8 సెస్సులు కూడా ఉండేవి. ఉదాహరణకు 2017కు ముందు సబ్బు ధర ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉండేది. అన్నింటినీ కలిపి దేశవ్యాప్తంగా ఒకే పన్ను.. నాలుగు శ్లాబ్‌ల రూపంలో తీసుకొచ్చిందే జీఎస్టీ. 2017-18 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ద్వారా రూ.7.19లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.22.08 లక్షల కోట్ల ఆదాయం లభించింది. ప్రజలపై భారం తగ్గించేందుకే జీఎస్టీ తీసుకొచ్చాం. పాలు, పెరుగు సహా పలు నిత్యావసరాలను 5 శాతం శ్లాబ్ నుంచి సున్నా శాతానికి తీసుకొచ్చాం. మధ్యతరగతికి ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకున్నాం. కారు, ఫ్రిజ్, ఏసీని 28 శాతం నుంచి 18 శాతానికి తీసుకొచ్చాం. ఆత్మనిర్భర్ భారత్‌కు జీఎస్టీ నూతన సంస్కరణలు పెద్ద ఊతం. మహిళల ఆరోగ్యం కోసం శానిటరీ న్యాప్‌కిన్స్‌పై పన్నును సున్నా చేశాం. యూపీఏ ప్రభుత్వంలో 30 శాతం ఉన్న వస్తువులను ఇప్పుడు 5 శాతానికి తెచ్చాం. సరళతరమైన పన్ను విధానాన్ని తీసుకురాలేని వాళ్లు ఇప్పుడు విమర్శలు చేస్తారా? గతంలో 65 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు ఉండేవాళ్లు. ఈ 8 ఏళ్లలో ఆ సంఖ్య 1.51 కోట్లకు చేరింది." అని నిర్మలా సీతారామన్ వివరించారు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేస్తున్న అభివృద్ధిలో కలిసిరండి. ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం అండగా ఉన్నంత కాలం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తాం. ఈ రోజు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతానని, అందుకు మీ అందరి సహకారం, ఆశీర్వాదం ఉండాలి" అని ప్రజాపాలన దినోత్సవ వేదిక నుంచి ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. నిజాం నియంతృత్వ పాలనపై సాయుధ పోరాటంతో సామాన్యుడు సాధించుకున్న విజయానికి గుర్తుగా సెప్టెంబర్ 17 న నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "నిజాం నిరంకుశ పాలనపై జరిగిన పోరాటంలో 1948, సెప్టెంబర్ 17 రోజున ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛా పతాకను ఎగుర వేసిన రోజు. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్దలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలు రాయి. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలన్న తపనతో పని చేస్తున్నాం. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం. గొప్ప విజన్‌తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం. భవిష్యత్‌లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి" నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, మహిళా మార్ట్ లు అందుకు నిదర్శనం. హరిత విప్లవం నుండి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుండి రైతు భరోసా వరకు రైతుల కోసం మనం రూపొందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసి దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. కేవలం ఏడాది కాలంలో లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు రైతుల ప్రయోజనాలపై ఖర్చు చేసిన ప్రభుత్వం ఈ దేశంలో మరొకటి లేదు.

ప్రజా ప్రభుత్వం తొలి 20 నెలల్లోనే ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశాం. సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం. భూ పోరాటాల చరిత్రనే తెలంగాణ చరిత్ర. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి కారణంగా తెలంగాణ రెవెన్యూ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తమైంది. అందుకే భూ భారతి చట్టం తెచ్చాం. క్షేత్ర స్థాయిలో ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇటీవలే 5 వేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలు. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నప్పుడు ఆ పేదల కళ్లలో చూసిన ఆనందం నాకు ఎనలేని తృప్తినిచ్చింది. సన్నబియ్యం సంక్షేమ పథకానికి ఈ రోజు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ. దేశంలో మరే రాష్ట్రంలో ఇటువంటి పథకం లేదు. రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి నిత్యం సన్నబియ్యంతో ఈ రోజు భోజనం చేయగలుగుతున్నారు. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ జీవనాడులు. ఆ నదుల్లో మనకు హక్కుగా దక్కాల్సిన నీటి వాటాలపై రాజీ పడేది లేదు. ప్రతి చుక్క నీటిపై పక్కా హక్కులు సాధించే దిశగా కృష్ణా జలాల విషయంలో న్యాయ పోరాటానికి సిద్ధమయ్యాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరేలా వ్యూహరచన చేస్తున్నాం. ఆ దిశగా మొత్తం రాష్ట్రానికి మేం మాస్టర్ ప్లాన్‌ను తయారు చేస్తున్నాం. రోడ్లు, విద్యుత్, రహదారులు, రవాణా సదుపాయాలు, మురుగు నీటి పారుదల, వాతావరణ స్వచ్ఛత ఇలా అన్నీ కోణాల్లో అత్యంత స్వచ్ఛమైన, సుఖమైన జీవన ప్రమాణాలతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. లక్షల కోట్ల అంతర్జాతీయ పెట్టుబడులకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, గాంధీ సరోవర్ ప్రాజెక్టు ఉండబోతున్నాయి. మూసీ పరివాహక ప్రాంతం నైట్ ఎకానమీ కొనసాగించేలా తీర్చిదిద్దాలని సంకల్పించాం. ప్రపంచానికే ఆదర్శంగా నిలబడే మూసీ పునరుజ్జీం కోసం రూపొందించనున్న ప్రణాళికలను 2025 డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం.

ఓఆర్ఆర్‌పై తలపెట్టిన గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ఒక గొప్ప స్వాగత తోరణంగా నిలుస్తుంది. 24 వేల కోట్ల రూపాయల అంచనాతో మెట్రో రెండవ దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం. ఇప్పుడున్న 69 కిలోమీటర్ల మెట్రో మార్గానికి అదనంగా రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం జరుగుతుంది. రాష్ట్ర అభివృద్ధికి రాచమార్గంగా నిలబడనున్న 360 కిలో మీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు అనుగుణంగా రీజినల్ రింగ్ రైల్ కోసం కేంద్రం దాదాపుగా అంగీకరించింది. గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై బుల్లెట్ ట్రెయిన్ అడుగుతున్నాం. ఏ గ్రామమైనా, జిల్లా అయినా, రాష్ట్రం, దేశం ముందుకు వెళ్లాలంటే ప్రణాళికలు అవసరం. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. డిసెంబర్ 9 న రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తాం. ఈ సంకల్ప పత్రాన్ని కార్యాచరణలో పెట్టి 2047 నాటికి దేశ ప్రగతిలో తెలంగాణది కీలక పాత్రగా చేయడమే మా సంకల్పం. మా సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలి. సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలి. ఆ బాధ్యత మాది. అందుకు ప్రజల సంపూర్ణ సహకారం కావాలి.." అని అన్నారు. ఈ ప్రజా పాలన దినోత్సవ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, డీజీపీ జితేందర్ గారితో పాటు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా కారాగారంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం




నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కారాగారంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కవాతుతో వేడుకలు ప్రారంభమయ్యాయి.జైలు ప్రవేక్షణాధికారి ప్రమోద్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి




ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ "జైలు సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే జైళ్ల శాఖకు మాత్రమే కాకుండా రాష్ట్రానికి కూడా గౌరవం తీసుకొస్తారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో జైలు శాఖకు కీలక పాత్ర ఉంది. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడినట్లవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైలర్ బాలకృష్ణ, డిప్యూటీ జైలర్లు యంపల్ల వెంకట్ రెడ్డి, చింత వెంకటేశ్వర్లు, సిబ్బంది శ్రీరామ్, సైదులు, గిరిబాబు, శ్రావణ్, గణేష్, రాంబాబు, సురేష్ అలాగే పోలీసు అధికారులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, జైలు పరిసరాలు దేశభక్తి గీతాలతో మార్మోగాయి.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి , జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేస్తూ, భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ,హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదనీ,ఆనాటి కేంద్ర హెూమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో విజయవంతమై, అప్పటి నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1948 సెప్టెంబర్ హైదరాబాద్ సంస్థానం..! భారత యూనియన్ లో అంతర్భాగం అని ప్రకటించడం జరిగింది. కావున ఈ రోజును మనం "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం" గా జరుపుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,యస్బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ,ఏ.ఓ శ్రీనివాస్ సీఐలు, ఆర్.ఐలు,ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



కామారెడ్డి ,లోకల్ గైడ్ :గాంధారి మండలంలోని గుర్జాల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణాలకు మెటీరియల్ సమస్య రాకుండా నిర్ణిత ధరలకే లబ్ధిదారులకు లభించేలా మండల స్థాయి ధరల నియంత్రణ కమిటీ చూడాలని అన్నారు. అదేవిధంగా ఎలాంటి సమస్య లేదు కాబట్టి త్వరగా ఇంటి నిర్మాణాలకు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి, ఎంపీడీవో,హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించాలి

.....బయ్యారం మండలం సి పి ఐ కార్యదర్శి సారిక శ్రీను



లోకల్ గైడ్ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ బయ్యారం సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది... ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సి పి ఐ కార్యదర్శి సారిక శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వములో తిరుగుబాటు బావుటను ఎగురవేసి, భూస్వాముల కబంధ హస్తాలలో ఉన్న లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచి, మట్టి మనుషులకు తిరుగుబాటును నేర్పించి భాంచన్ కాల్మొక్త దొర అన్న వారిచే బందూకులు పట్టించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చి, నాటి పోరాటంలో అమరులైన వీరుల స్మారక కేంద్రాలను ఏర్పాటుచేసి, సెప్టెంబర్ 17 విలీన దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, నాదెండ్ల పద్మ,మందనపు రాజు, కలింగ రెడ్డి, గంగర బోయిన రాజు, లక్ష్మి,గౌరమ్మమల్లయ్య మేకరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం:

ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



నిర్మల్ : లోకల్ గైడ్ :ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందూరులో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు




నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు



ఆహుతులను అలరింపజేశాయి. సిద్ధార్థ కళాక్షేత్ర, నవీపేట, కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు, బోర్గాం (పి) ఉన్నత పాఠశాల, డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ఆర్.భూపతి రెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, కలెక్టర్ టి .వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



### జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్

కాగా, ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హెూదాలో కలెక్టర్ టి . వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహెూత్సవం



నిజామాబాద్, లోకల్ గైడ్ : భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై, భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు . ఇట్టి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.నర్సయ్య, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగాధర్, విశ్వకర్మ కులాల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు, జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.




## కలెక్టరేట్లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు.

ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లా కలెక్టరేట్లో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రధాన అతిథిగా హాజరయ్యారు.ముందుగా చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతం, తెలంగాణ గేయాలను ఆలపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసంగిస్తూ, జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు. అనంతరం భారీ వర్షాల కారణంగా పశువులను కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయ పత్రాలను అందజేశారు. స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛోత్సవ్ – పక్షోత్సవ్' కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల తో కలిసి చైర్మన్ ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేశారు. వేడుకల అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పాల్గొన్న చైర్మన్, ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించిన జిల్లా అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ రాజేష్ మీనా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుంది

లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం, మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.బుధవారం నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లతో కలిసి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి జ్యోతిప్రజ్వలనతో మెగా హెల్త్ క్యాంపు ప్రచురణతో లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ...... దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, గ్రామాల్లో నేటి నుంచి ఈ పథకం ప్రారంభమవుతుందని, అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలను ఈ కార్యక్రమాలు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తారని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రిలోని చికిత్సలు చేయించుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి అప్పుల పాలు కావద్దని ఆయన ఈ సందర్భంగా సూచించారు. గ్రామీణ ప్రాంతంలో మహిళల ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లను తప్పనిసరిగా మార్చుకోవాలని పూర్వపు రోజుల్లో జొన్న, సజ్జ రాగుల వంటి ఆహార పదార్థాలను ఎక్కువ తీసుకోవడం వల్ల మన పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా ఉండే వారిని, నేటి యువతరం నూడిల్స్ బర్గర్ల వంటి ఆహార అలవాట్లకు బానిసై కుటుంబాలను దెబ్బతీసే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సేవలను అందించాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని నమ్మకంతోనే ప్రతి ఒక్కరు ఈ వైద్య పరీక్షలు చేయించుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఈ అవకాశాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని అందుకు




అనుగుణంగా వైద్యులు తమ సేవలను విస్తృతం చేయాలని ఈ సందర్భంగా జిల్లెల చిన్నారెడ్డి సూచించారునాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ...... కుటుంబాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని, ఆ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఉన్నత లక్ష్యాలకు చేరుకుంటుందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు.మహిళలు, ఆరోగ్యంగా, శారీరకంగా, మానసికంగా స్థిరంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం స్థిరంగా బలంగా ఉంటుందని అందుకు అనుకున్నాంగానే మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాయని, ఈ అవకాశాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకొని జిల్లాలో ఆరోగ్యవంతమైన మహిళల జీవన స్థితిగతులు కొనసాగించుకునేలా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా జిల్లాలో నిర్వహించే వైద్య శిబిరాల్లో మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో ఈఎన్టీ, నేత్ర, రక్తపోటు, మధుమేహం, దంత పరీక్షలతో పాటు నోటి, రొమ్ము ఇతర కాన్సర్, రక్తహీనత, టెలిమానస్ సేవలు, గర్భిణులకు ఆరోగ్యం, సికిల్ సెల్ ఎనిమియా తదితర వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పోషకాహారం గురించి వివరించడం, టేక్ హెూమ్ రేషన్ (టీహెచ్ఆర్) పంపిణీ, పది శాతం చక్కెర, వంట నూనెలు తగ్గించడం వల్ల ఊబకాయాన్ని తగ్గించడం, శిశు సంరక్షణ, బాలల ఆహార పద్ధతులు తదితర అంశాల గురించి గ్రామస్థాయిలో వైద్యులు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేలా అక్టోబర్ రెండో తేదీ నాటికి వైద్యులందరూ నిబద్ధతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి జిల్లాలో మహిళల ఆరోగ్య సంరక్షణకు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. గ్రామీణ ప్రాంత మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబద్ధతతో పనిచేసే పేద ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తద్వారా చికిత్సను అందించుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరగాలంటే అందుకు ముఖ్యంగా వైద్య సిబ్బంది కృత నిశ్చయంతో పని చేయాలని, వైద్యులు తమ నిబద్ధతతో పనిచేసే ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారుఅంతకుముందు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ ఇండోర్ నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వైద్య సిబ్బంది రోగులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ

## నిజామాబాదు లో జండా ఆవిష్కరించిన వేం నరేందర్ రెడ్డి



నిజామాబాదు ,లోకల్ గైడ్: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో నిజామాబాద్ జిల్లాకు ముఖ్య అతిథి వేం నరేందర్‌రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు) జండా ఆవిష్కరించి , ప్రజలనుద్దేశించి ప్రసంగించారు . తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి జిల్లా ప్రజలకు మరియు తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు . తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటి వరకు పల్లెలలో నెలకొన్న వెట్టి చాకిరీ, భావ వ్యక్తీకరణపై ఆంక్షలు, మాతృ భాష అణిచివేత, మతపరమైన నిరంకుశ ధోరణులు తొలగి 17 సెప్టెంబర్ 1948 న హైదరాబాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారినదని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మార్పు వలన రాష్ట్రం దేశ వ్యాప్తంగా కీర్తిగాంచింది. సుస్థిర ప్రజా పాలనతో సంక్షేమాన్ని పంచుతూ సర్వ మతాలనూ సమాదరిస్తూ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచింది. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు, పట్టణాలతో ప్రభవిల్లుచున్నది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు స్వర్గధామంగా పేరొందింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించింది. ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నామని పేర్కొన్నారు . గ్రామీణ ప్రాంతాలలో గ్రామ స్థాయిలో, పట్టణ ప్రాంతాలలో వార్డు స్థాయిలో సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలు నేరుగా విని సమస్యలు పరిష్కరించుట గురించి, ప్రజలకు సుపరిపాలన అందించుటకు, పరిపాలనను గ్రామ స్థాయిలోకి తీసుకవెళ్ళి, సమస్యల పరిష్కారమునకు ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం తీసుక వచ్చింది. అదే "ప్రజాపాలన" అని అన్నారు .ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయటానికి వివిధ పథకాలు తీసుకరావడం జరిగిందని ,వాటి వివరములు ఇలా ఉన్నాయి .

### 1. వ్యవసాయం

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశారు.

పంటల సాగు వివరాలు

నిజామాబాద్ జిల్లాలో వానాకాలం 2025 సంవత్సరం ఇప్పటి వరకు వరి 4 లక్షల 37 వేల ఎకరాలు, మొక్క జొన్న 52 వేల ఎకరాలు, సోయా చిక్కుడు 34 వేల ఎకరాలు, పసుపు 24 వేల ఎకరాలు మొత్తం 5 లక్షల 47 వేల ఎకరాలలో రైతులు పంట సాగు చేస్తున్నారని తెలిపారు .

### రైతు రుణమాఫీ పథకం

గత ఏడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, 20,616 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని పని చేయడము విశేషము అన్నారు . ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, రైతుల విషయంలో రాజీ పడకుండా. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించారు.ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 97,696 మంది రైతులకు పంట రుణాలు 755 కోట్ల 29 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం ప్రశంసనీయమని కొనియాడారు . రైతు భరోసాఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు 12 వేల రూపాయల పెట్టుబడి సాయం ప్రకటించారు. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశారు. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించారు.నిజామాబాద్ జిల్లాలో ఈ వానాకాలం సీజనులో ఇప్పటి వరకు 2,72,589 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 316 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది. రైతు బీమాజిల్లాలో 2024-25 సంవత్సరమునకు గాను ఇప్పటి వరకు రైతు బీమాకు అర్హత కలిగి వివిధ కారణాలతో చనిపోయిన 966 మంది రైతులకు సంబంధించిన వారి వారి నామినీ బ్యాంకు ఖాతాలలో 48 కోట్ల 30 లక్షల రూపాయలు నేరుగా జమ చేయడం ద్వారా ఆయా కుటుంబాలకు మేలు జరిగింది.

### 2. భూ భారతి

రాష్ట్రంలో కీలక సంస్కరణల్లో ఒకటిగా భూ భారతి చట్టం %-% 2025 నిలిచింది. ఇది జనవరి 4, 2025 న గెజిట్‌లో ప్రచురించబడింది, ఏప్రిల్ 14, 2025 న అమలులోకి వచ్చింది. ఈ చట్టం ద్వారా భూ పరిపాలనలో పారదర్శకత, భద్రత, ప్రజలకు సులభమైన సేవలు అందించే దిశగా ముందడుగు వేయబడింది. జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో రైతులకు అవగాహన సదస్సులు తేది:17-04-2025 నుండి 30-04-2025 వరకు నిర్వహించబడ్డాయి. రెవెన్యూ సదస్సుల వలన భూ సంబంధిత సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కరించే అవకాశముంటుంది. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు తేది:03-06-2025 నుండి 20-06-2025 వరకు జరిగిన సదస్సుల్లో 40,462 దరఖాస్తులు అందాయి, అట్టి దరఖాస్తులు పరిష్కారానికి వివిధ దశలలో ఉన్నాయి.

### 3. ఇందిరమ్మ ఇండ్ల పథకం

ఇంటి స్థలం కలిగి ఉన్న వారు, ఇల్లు లేని వారు, అద్దె ఇళ్ళల్లో నివాసం



ఉన్న వారికి అర్హత ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం చేయడానికి ఈ పథకము ప్రారంభించడం జరిగింది.

తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి 22,500 కోట్లు రూపాయలు వెచ్చిస్తున్నారు. గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నారు. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నారు.

జిల్లాలో 19,397 ఇందిరమ్మ ఇండ్లు లక్ష్యం కాగా 18,155 ఇండ్లు మంజూరు చేయబడ్డాయి. అందులో 9,503 ఇండ్లు ప్రారంభించబడి, వివిధ దశలలో ఉన్నాయి, ఇప్పటివరకు 84.14 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

### 4. పౌర సరఫరాల శాఖ

70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నారు.

రేషన్ కార్డు...ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా...భావోద్వేగం. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. మహా లక్ష్మి పథకముఈ పథకం ద్వారా 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అర్హులైన రేషన్ కార్డుదారులకు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు "మహాలక్ష్మి" పథకం నందు 2,19,330 గ్యాస్ వినియోగదారులకు, 10,19,994 సిలిండర్లకు సబ్సిడీ విడుదల చేసి మొత్తం 30 కోట్ల 73 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.కనీస మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు: 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. దీని కోసం 16,691 కోట్ల రూపాయల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నారు. జిల్లాలో 2024-25 వానాకాలం సీజన్ లో 676 కేంద్రాల ద్వారా 4,91,497 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 78,488 రైతుల నుండి కొనుగోలు చేసి 1,140 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. అలాగే యాసంగి సీజన్ లో 700 కేంద్రాల ద్వారా 8,40,279 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 1,16,000 రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 1,949 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. ధాన్యం కొనుగొలులో మన జిల్లా ఖరీఫ్ మరియు రబీ సీజను లో రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

### 5. విద్యుత్ శాఖ

జిల్లాలోని అన్ని క్యాటగిరిల వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. పాడైన విద్యుత్ నియంత్రికల స్థానంలో పట్టణాలలో 24 గంటలలో మరియు గ్రామాలలో 48 గంటలలో బాగు చేసిన విద్యుత్ నియంత్రికలతో మార్చడం జరుగుతుంది. గృహ జ్యోతిమార్చ్-2024 నుండి జులై - 2025 వరకు ప్రతి నెల 2,67,707 మంది వినియోగదారులకు '0' బిల్లులు మంజూరు చేయడం జరిగింది. వారికి '0' బిల్లు సబ్సిడీ క్రింద ప్రభుత్వం 174 కోట్ల 90 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది.నాయీబ్రాహ్మణ మరియు రజక వృత్తుల వారికి జులై - 2025 వరకు ఈ పథకం క్రింద 3,023 మంది లబ్దిదారులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించడం జరిగింది. టిజి-ఐపాస్ పథకం క్రింద ఏప్రిల్-2025 నుండి జులై-2025 వరకు క్రొత్తగా 12 ఇండస్ట్రీలకు మొత్తంగా 686 ఇండస్ట్రీలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడినది. సి.యం. గిరివికాస్ పథకం క్రింద జులై-2025 వరకు 78 మంది లబ్దిదారులకు వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్తు సౌకర్యం కల్పించడం జరిగింది.

### 6. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్

మహాలక్ష్మి పథకంమహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించారు. ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6790 కోట్ల రూపాయలు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం జరిగింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మొత్తంగా 46,689 కోట్ల రూపాయలు సమకూర్చారు.జిల్లాలో 6 కోట్ల 30 లక్షల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో తెలంగాణ మహిళా ప్రయాణీకులకు ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత 31.08.2025 నాటికి ఈ పథకం వలన జిల్లాలోని మహిళలకు 260 కోట్ల 22 లక్ష రూపాయలు ఆదాయం



ఆదా అయింది. సగటున ప్రతిరోజు ఒక లక్ష మంది మహిళా ప్రయాణీకులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారు. మహిళలతో పాటు బాలికలు, విద్యార్థినిలు, ట్రాన్స్ జెండర్లు కూడా ఉచితంగా ప్రయాణించ వచ్చును. 24.12.2024 రోజు నుండి ఎలక్ట్రికల్ ఎక్స్ ప్రెస్ బస్సులు ప్రారంభించబడినవి. వీటిలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించబడినది.

### 7. ఆసరా పింఛనులు

జిల్లాలోని 2,50,610 మంది వివిధ రకాల ఆసరా పింఛనుదారులకు నెలవారి పింఛను 2,016 రూపాయలను చెల్లించడము జరుగుతుంది. మరియు 18,564 మంది వికలాంగులకు నెల వారి పింఛన్ 4,016 రూపాయలు ఇవ్వడము జరుగుతుంది. జిల్లాలో పెన్షన్ ల రూపేణ ప్రతి నెల 2,69,174 మందికి 57 కోట్ల 98 లక్షల రూపాయలు పంపిణీ చేయబడుతుంది.

### 8. వైద్య మరియు ఆరోగ్యశాఖ

27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యము అందించాలనే ఉద్దేశంతో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న పేద ప్రజలందరికి మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర %-% ఆరోగ్య పథకంతో కలిపి ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు జరుగుతుంది. ఈ పథకం క్రింద గతంలో ఉన్న ఒక కుటుంబానికి 5 లక్షల పరిమితిని 10 లక్షల వరకు పెంచడం జరిగింది మరియు గుర్తింపు పొందిన 15,214 మందికి సేవలు అందించడం జరిగింది.టి.బి. ముక్త్ భారత్ (క్షయ రహిత భారత్) ప్రస్తుతం జిల్లాలో కేవలము 1,211 క్షయ వ్యాధి గ్రస్తులు మాత్రమే చికిత్స పొందుతున్నారు. పోషకాహారము అందించుటలో భాగంగా నెలకు 500 రూపాయల చొప్పున 8,523 మంది వ్యాధిగ్రస్తులకు ఇప్పటివరకు వరకు 2 కోట్ల 75 లక్షల 92 వేయిల రూపాయలు అందించటం జరిగింది. నవంబర్, 2024 నుండి ఇట్టి పారితోషికం 1,000 రూపాయలకి పెంచడం జరిగింది.

### 9. అమ్మ ఆదర్శ పాఠశాల

760 పాఠశాలల్లో అత్యవసర మరమ్మత్తు పనులు మంజూరు చేయబడ్డాయి. వీటిలో 598 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి మరియు 162 పాఠశాలల్లో పనులు ముగింపు దశలో ఉన్నాయి. ఈ పథకానికి ఇప్పటి వరకు 22 కోట్ల 19 లక్షల 73 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు లలో 7,913 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2024-25 సంవత్సరం నకు గాను నూతనముగా రెండు కెజిబివి పాఠశాలలను మంజూరు చేయబడినవి. ఈ విద్యా సంవత్సరంలో ధర్పల్లి, ఇందల్వాయి, మెండోర, రుద్రూర్ మరియు ముగుపాల్ కెజిబివిలలో ఇంటర్మీడియట్ విద్యను ప్రవేశపెట్టడం జరిగినది.

### 10. డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంపు

బి.సి., యస్.సి., యస్.టి., మైనారిటీ సంక్షేమ మరియు గురుకులాలలో అక్టోబర్ 2024 నుండి పోస్ట్ మెట్రిక్ చదివే విద్యార్థుల వరకు (40%) "కాస్మోటిక్" మరియు (200%) "డైట్ చార్జీలు" పెంచడం జరిగింది.

### 11. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ

2025-26 సంవత్సరములో జిల్లాలోని 32 సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహములలో 2,398 మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి గృహములలో ప్రవేశము కల్పించనైనది. ఈ సంవత్సరములో బెస్టు అవలబుల్ స్కూల్స్ స్కీమ్ క్రింద 6 పాఠశాలలో చదువుచున్న 203 మంది యస్.సి. విద్యార్థినీ, విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడము జరిగింది. ఈ సంవత్సరములో కులాంతర వివాహములు చేసుకున్న 4 జంటలకు 10 లక్షల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకము మంజూరు చేయడము జరిగింది.

### 12. జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ

జిల్లాలో మొత్తము షెడ్యూల్డు తెగల జనాభా 1,07,035 కలదు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 10 విద్యా సంస్థలు మరియు వసతి గృహాలు నిర్వహించబడుచున్నవి. 2025-26 సంవత్సరములో వసతి గృహ విద్యార్థుల నిర్వహణ కొరకు 1 కోటి 7 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. దీని వలన 1,510 మంది వసతి గృహ మరియు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు లబ్దిపొందినారు.

ఈ సంవత్సరములో బెస్ట్ అవలేబుల్ స్కూల్ స్కీం క్రింద 3వ, 5వ మరియు 8వ తరగతులలో 29 మందిని ఎంపిక చేయడం జరిగింది మరియు పూర్వపు విద్యార్థులు కలిపి మొత్తము 213 విద్యార్థినీ విద్యార్థులు అందుకు గాను 2 కోట్ల 99 లక్షల రూపాయలు మంజూరు అయినవి.

### 13. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ

జిల్లాలో వెనుకబడిన తరగతుల విద్యార్థులు విద్యాభ్యాసము చేయుటకు బాలురకు మరియు బాలికలకు వేర్వేరుగా ప్రిమెట్రిక్ విద్యార్థులకు మొత్తము 34 వసతి గృహములు నడుపబడుచున్నవి. 2025-26 ఆర్థిక సంవత్సరములో బిసి ప్రి మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహముల నిర్వహణ కొరకై వివిధ పద్దుల క్రింద నేటి వరకు 7 కోట్ల 22 లక్షల రూపాయలు విడుదలకాగా 6 కోట్ల 59 లక్షల రూపాయలు ఖర్చు చేయబడినవి.

### 14. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ

జిల్లాలో మొత్తం 19 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలు నడపబడుచున్నవి. ప్రతి విద్యార్థికి సంవత్సరమునకు 1 లక్ష 20 వేల రూపాయల చొప్పున ప్రభుత్వము ఖర్చు చేయడం జరుగుతుంది.

### 15. కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్

పేదవారికి ఆడపిల్ల పెళ్ళి భారం కాకూడదని ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి - షాదిముబారక్. ఈ పథకం క్రింద పెళ్లి అయిన ఆడ పిల్లకు 1,00,116 రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది.జిల్లాలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరములో 1,080 మంది లబ్దిదారులకు 10 కోట్ల 81 లక్షల రూపాయలు పంపిణి చేయడం జరిగింది. అదేవిధంగా షాదీ ముబారక్ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరములో 672 మంది లబ్దిదారులకు సుమారు 6 కోట్ల 72 లక్షల రూపాయలు పంపిణి చేయడం జరిగింది.

### 16. రహదారులు మరియు భవనముల శాఖ

ప్రణాళిక పనులు 2024-25: 18 కోట్ల రూపాయలతో, 8 కి.మీ రహదారి అభివృద్ధి చేయుటకు ఒక పని మంజూరు కాగా, ఈ పని అభివృద్ధి దశలో ఉన్నది. ప్రణాళికేతర పనులు 2024-25: 24 కోట్ల రూపాయలతో 6 రహదారి పనులు, 1 బ్రిడ్జి పని మంజూరు కాగా, బ్రిడ్జి పని పూర్తి అయినది, రహదారి పనులు అభివృద్ధి దశలో ఉన్నవి.ఎస్.టి.ఎస్.డి.ఎఫ్ 2024-25: 15 కోట్ల రూపాయలతో 2 రహదారి పనులు, ఒక బ్రిడ్జి పని మంజూరు కాగా 2 పనులు అభివృద్ధి దశలో ఉన్నవి, బ్రిడ్జి పని మొదలు పెట్టవలసి ఉన్నది.ఆర్.ఓ.బి నిర్మాణము: మాధవనగర్ వద్ద ఎల్.సి నం.193 ఆర్.ఓ.బి పని 93 కోట్ల రూపాయలతో మంజూరు చేయబడినది మరియు పని అభివృద్ధి దశలో ఉంది. అర్సపల్లి ఎల్.సి నం 191 ఆర్.ఓ.బి పనికి 137 కోట్ల రూపాయలతో మంజూరు చేయబడినవి, ఈ పని అభివృద్ధి దశలో ఉన్నది.

### 17. మిషన్ భగీరథ

మిషన్ భగీరథ పథకం ద్వారా మన జిల్లాలో 2,74,056 ఇళ్ళకు గాను 2,66,405 ఇళ్ళకు నీటి కుళాయిల కనెక్షన్ లు పూర్తి అయినవి. ఈ పథకం క్రింద 785 గ్రామాలకు నీరు అందిచబడుతుంది.

### 18. పరిశ్రమల శాఖ

జిల్లాలో 8 భారీ మరియు మధ్య తరహ పరిశ్రమలు 368 కోట్ల 45 లక్షల రూపాయల పెట్టుబడితో స్థాపించబడినవి. వీటి ద్వారా 7,324 మందికి ఉపాధి కల్పించబడినది. జిల్లాలో 856 సూక్ష్మ మరియు చిన్నతరహ పరిశ్రమలు, 485 కోట్ల రూపాయల పెట్టుబడితో స్థాపించబడి, 6,662 మందికి ఉపాధి కల్పించ బడినది.

### 19. ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ

ఈ ఆర్థిక సంవత్సరమునకు గాను 3,000 ఎకరములలో ఆయిల్ పామ్ సాగు చేయుట మరియు బిందు సేద్యం ఏర్పాటు చేయుటకై లక్ష్యానికి గాను ఇంతవరకు 396 రైతుల పేరుపై ఉన్న 949 ఎకరాలకు పరిపాలన ఆమోదము ఇవ్వనైనది. ఇప్పటివరకు 262 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగినది. మరియు 167 ఎకరాలలో బిందు సేద్య పరికరాలను కూడ అమర్చడం జరిగింది మిగితా 95 ఎకరాలలో సర్వే పనులు పురోగతిలో ఉన్నవి.

### 20. శాంతి భద్రతల పరిరక్షణ

జిల్లావ్యాప్తంగా డయల్ 100 లో వచ్చే ఫిర్యాదుల ద్వారా స్వీకరించడం జరుగుతుంది. ఇందులో ప్రతి ఫోన్ కాల్ కు సాధ్యమైనంత త్వరితగతిన 5 నిమిషాలలో సమస్య పరిష్కరించడం జరుగుతుంది.ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు రాకుండానే టి.యస్.కాప్, ట్విట్టర్, హాక్ఐ, ఫేస్ బుక్ ద్వారా ఫిర్యాదు చేసినట్లయితే వారి ఫిర్యాదులను స్వీకరించి వారికి సత్వర న్యాయం అందేలా చేయడం ట్రాఫిక్ లో సమూలమైన మార్పులు చేపడుతూ పారదర్శకత మరియు జవాబుదారి తనంగా ఉండడము కోసం కేసులు నమోదుచేస్తూ కాంట్రాక్టు మరియు నాన్ కాంట్రాక్టు విధానం ఉపయోగిస్తున్నాము. శాంతి భద్రతలను, సామరస్యాన్ని కాపాడినందుకు, జిల్లాలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండ చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీస్ యంత్రాంగానికి అభినందనలు. ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తూన్నట్లు పేర్కొన్నారు

## ఘోర రోడ్డు ప్రమాదం ! మామ ,ఇరువురు మృతి !!

నిజామాబాదు(ఆర్మూర్?),లోకల్ గైడ్ : నిజామాబాదు జిల్లా మాక్లూర్? మండలంలోని దుర్గానగర్? తండా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందగా, ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... తల్వెద గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తి తన కొడుకు చింటూ ,కోడలు పూజను తీసుకొని బుధవారం ఉదయం ఒక బైక్?పై నిజామాబాద్?కు బయలు దేరారు. మార్గమధ్యంలో దుర్గానగర్?? వద్ద బైక్? అదుపుతప్పి ముగ్గురు కిందపడ్డారు. దీంతో మామ నారాయణకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. కోడలు పూజకు తీవ్ర గాయాలు కాగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది. కొడుకు చింటు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయన పరిస్థితి కూడా ప్రమాదకరంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్టార్ట్



నిజామాబాదు ,లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న ప్రాధాన్యత మరియు మహిళా శక్తి పథకం పై డిఆర్ డి ఎ కల్చరల్ కో ఆర్డినేటర్ అష్ట గంగాధర్ రచించిన పాటను ప్రజా పాలన కార్యక్రమంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు పి . సుదర్శన్ రెడ్డి, డా :ఆర్ . భూపతి రెడ్డి , జిల్లా కలెక్టర్ టి . వినయ్ కృష్ణ రెడ్డి , సీపీ సాయి చైతన్య, డిఆర్డిఎ పిడి సాయాగౌడ్ , రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ సలహాదారు గడుగు గంగాధర్ ,నూడా చైర్మన్ కేశవేణ, మానాల మోహన్ రెడ్డి , గ్రంధాలయ చైర్మన్ రాజిరెడ్డి , కవితారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్త దాన శిబిరం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నరేష్ చారి



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో విశ్వగురుభారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా %దీజీవీ% ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం మరియు విశ్వ కర్మ జయంతి అలాగే తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు హాజరైనారు దాదాపు 125మంది రక్త దానం చేశారు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వ గురు గా ప్రపంచం మొత్తం ఒక్క తాటి మీదికి తేవడానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు అఖండ భారత దేశ కీర్తి ప్రతిష్టలను యావత్ ప్రపంచానికి చాటుతున్న గౌరవ ప్రధానమంత్రినరేంద్ర మోదీ కి హృదయపూర్వక పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేస్తూ మీ వ్యక్తిత్వం, కార్యదక్షత, శక్తివంతమైన నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకోవాలని మనసారా ఆకాంక్షిస్తున్నామనీ వేముల నరేందర్ రావు అన్నారు.. విమోచన దినోత్సవం సందర్భంగా రజాకార్ల అకృత్యాలకు గోరికట్టిన రోజు ఈ రోజు, నిరంకుశ నిజాం పరిపాలనకు చరమగీతం పాడిన రోజు ఈ రోజు,దొరల గడిలోని బానిసత్వానికి సమాధి కట్టిన రోజు ఈ రోజు అని, లక్షలాది ప్రజల ఇళ్లలో ఆనందం వెలుగులు నింపిన రోజు, మూవెన్నెల జెండా నీడలో స్వేచ్ఛ వాయువును పీల్చిన రోజు ఈ రోజు అని సర్దార్ పటేల్ సాహసాన్ని, అమరవీరుల త్యాగాన్ని స్మరించుకునే చరిత్రాత్మక రోజు ఈ తెలంగాణ విమోచన విమోచన దినోత్సవం అని కావున ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ని మనం స్మరించుకుంటూ మరొకసారి తెలంగాణ ప్రజలందరికీతెలంగాణా విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఆరోజు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అందరికీ తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని వారు తెలిపారు..ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి మాట్లాడుతూ రక్తదానం ఇవ్వడం వలన ఒకరి ప్రాణం కాపాడిన వారమవుతాం అందుకే రక్తం ఇవ్వండి ప్రాణదాతలు కండి అని ఒక నినాదం ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పి యువమోర్చా కార్యకర్తలకు మరియు బిజెపి నాయకులకు మరియు ప్రజలకు వారు సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అయన కూడా రక్తదానం చేసి అక్కడున్నవారికి ఆదర్శంగా నిలిచారు..%దీజీవీ% నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో ప్రజల స్వచ్ఛందంగా వచ్చి నరేంద్ర మోడీ నీ వారి అభిమానులు ఇంతగా ఆదరిస్తున్నారు అనడానికి ఇదొక నిదర్శనమని ధన్నోజు నరేష్ చారి తెలపడం జరిగింది. ఈ రక్త దాన శిబిర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర, జిల్లా , మండల, గ్రామ నాయకులకు అందరికీ పేరుపేరునా బీజేవైఎం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వారు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు తో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# నిజాం నిరంకుశత్వం పై నిప్పురవ్వలై ఎగసిపడిన ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం

## రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్)."వెట్టి నుంచి తెలంగాణ మట్టికి, ఈ ప్రాంతానికి" విముక్తి కలిగిన సెప్టెంబర్ 17 ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజాప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం శుభ సందర్భంగా బుధవారం ఇక్కడ హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కళాకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, నా నల్లగొండ జిల్లా ప్రజానీకానికి, యావత్ తెలంగాణ సమాజానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూనిజాం నిరంకుశత్వంపై నిప్పురవ్వలై ఎగిసిపడిన ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం నేడు మనం అనుభవిస్తున్న



స్వాతంత్ర్యం.ఈ నేలపై ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన త్యాగధనులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, తెలంగాణ అమరవీరులకు శిరస్సు వంచి జోహార్లు అర్పిస్తున్నాను...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, 1948వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున భారత ప్రభుత్వం 'ఆపరేషన్ పోలో' ని నిర్వహించి నిరాంకుశ పాలనకు విముక్తి కల్పించింది.తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్లో విలీనమై నేటికి 77 వసంతాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా.. మీ అందరికి మరొక్కసారి నా శుభాకాంక్షలు.ఇక్కడికి వచ్చిన పెద్దలు, మేధావులు, జర్నలిస్టులు, టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు, కవులు, రచయితలు ఈ పోరాట చరిత్రను మన యువతకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉంది.మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్ లాల్ నెహ్రూల నాయకత్వంలో జరిగిన సుదీర్ఘ స్వంతంత్ర్య పోరాటంతో 1947 ఆగస్టు 15న భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికి.. బ్రిటన్ పార్లమెంటు ఆమోదించిన ఇండిపెండెన్స్ యాక్టు కారణంగా.. హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్యానికై ఇంకా పోరాడాల్సి వచ్చింది.ఒకవైపు దేశమంతా స్వేచ్ఛావాయులు పీలుస్తుంటే తెలంగాణ సమాజం నిజాం నిరంకుశ పాలనలో భూస్వామ్య, జాగీర్దారీ, వెట్టిచాకిరి, బలవంతపు పన్నుల వసూళ్లు, రజాకార్ల ఆగడాలతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.చీమలు ఏకమై పామును చంపినట్టు.. ఒక్కొక్కరు ఏకమై ఉద్యమాన్ని రగిలించారు. రైతులు, మహిళలు, సకల జనులంతా ఏకమై ఆయుధాలు ధరించి, హైదరాబాదు సంస్థానాన్ని భారత యూనియన్లో విలీనం చేయాలని సాయుధ పోరాటం ఉధృతం చేశారు.దీంతో.. జోగిపేటలో శ్రీ సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంధ్రజనకేంద్ర సభ ఆంధ్రమహా సభగా ప్రకటించుకోవడంతో ఉద్యమం తీవ్రమయ్యింది.అనంతరం, ఆంధ్ర మహాసభల ద్వారా శ్రీ మగ్దూం మోహియోద్దీన్, శ్రీ రాజ్ బహదూర్ గౌర్, శ్రీ రామానందతీర్థ, శ్రీ మాడపాటి హనుమంత రావు, శ్రీ బూర్గుల రామకృష్ణా రావు, శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, శ్రీ రావి నారాయణ రెడ్డి వంటి మరెందరో మహానుభావులు తెలంగాణ ప్రజలను చైతన్యపరిచారు.పోరాటాలకు, త్యాగాలకు ఆత్మగౌరవానికి నిలువెత్తు సంతకం నల్లగొండ జిల్లా. తెలంగాణ సాయుధ పోరాటంలోనూ నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించింది. నల్గొండ జిల్లాలో ప్రతీ ఊర్లో త్యాగాల చరిత్ర ఉన్నది. ఆనాటి నుంచి నేటి దాక నల్లగొండది నిత్య పోరాటాలు, నిలువెల్ల గాయాలు, ఆత్మర్పణలు, అలుపెరగని పోరాటాలే.ఉద్యమ తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య నుంచి మొదలుకుంటే.. శ్రీ భీంరెడ్డి నర్సింహా రెడ్డి, శ్రీ బొమ్మగాని ధర్మభిక్షం, శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, శ్రీమతి చాకలి ఐలమ్మ, శ్రీ బద్దం ఎల్లారెడ్డి, శ్రీ జిట్టా రామచంద్రారెడ్డి, శ్రీ కట్కూరి రామచంద్రారెడ్డి, శ్రీమతి మల్లు స్వరాజ్యం, శ్రీమతి ఆరుట్ల కమలా దేవి, శ్రీమతి సుశీల దేవి, శ్రీ సుద్దాల హనుమంతు, శ్రీ బొందుగుల నారాయణ రెడ్డి వంటి ఎందరో త్యాగధనులు ఈ నేల స్వేచ్ఛ కోసం నిరంకుశ పాలకులకు ఎదురొడ్డి నిలిచి చరిత్ర పుటాల్లో నిలిచిపోయారు.. బండి యాదగిరి రాసిన "బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లో పోతావు కొడుకో.. నైజాం సర్కారోడో..." పాట తెలంగాణా సాయుధ పోరాటాన్ని మరో మెట్టు ఎక్కించింది.అంతేకాదు, సుద్దాల హనుమంతు.. వెట్టిచాకిరిని వ్యతిరేకిస్తూ వ్రాసిన "పాలబుగ్గల జీతగాడా..." అనే పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి రాచరిక ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రగిలించింది.భూస్వామ్య జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అప్పటి నల్లగొండ జిల్లాలోని గుండ్రాంపల్లి, కడవెండి, రావులపెంట, శాలిగౌరారం, ఏనెమీదిగూడెం ప్రాంతాలు ఉద్యమానికి కేంద్ర బిందువులుగా నిలిచాయి.నిజాం నిరంకుశ పాలనపై తిరుగుబాటుకు %ఝుఅస్త్రుశీఅ% జిల్లా భైరాన్‌పల్లి ఒక చారిత్రక ప్రతీక. గ్రామస్తులు స్వచ్ఛందంగా ఏకమై, తమ గ్రామ రక్షణ కోసం దుర్గం నిర్మించుకున్నారు. అయితే, వందలాదిగా వచ్చిన రజాకార్లు భైరాన్‌పల్లిపై దాడి చేసి, 340 మంది ప్రజలను దారుణంగా చంపేశారు.గుండ్రాంపల్లిలో 26 మంది సాయుధ పోరాటవీరులను రజాకార్ల గూండాలు చంపి బావిలో పాతిపెట్టిన దురదృష్టకర సంఘటనను చరిత్ర తన గర్భంలో దాచుకున్నది. శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 1948లో జాతీయ జెండా ఎగురవేసినందుకు నిజాం సర్కారు సైనికులు కాల్పులు జరిపి 10 మంది ప్రాణాలు బలిగొన్నారు.హైదారాబాద్ రాష్ట్రంలో ప్రజలపై రజాకార్లు, జమీందార్ల దాడులు పెరుగుతున్నాయని గ్రహించిన భారత ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో.. 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో ని చేపట్టింది. దీంతో చేసేదేమిలేక నిజాం రాజు 17 సెప్టెంబర్, 1948 సాయంత్రం డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్లో చేరుతానని ప్రకటించారు. దీంతో తెలంగాణ స్వాతంత్ర భారతంలో భాగం అయ్యింది.అనంతరం 1952లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగానూ, శ్రీ కొండా వెంకట రంగా రెడ్డి గారిని ఉపముఖ్యమంత్రిగా ప్రజలు ఎన్నుకున్నారు.అయితే, అదే సమయంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, ఆంధ్రప్రదేశ్ పేరుతో తెలుగు రాష్ట్రాలను కలపాలనే రాజకీయ ప్రతిపాదన ఒకటి ప్రారంభమైంది.ఈ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని "కేంద్ర ప్రజాప్రభుత్వం" మొదట దీనిని అంగీకరించలేదు. తరువాత ఇక్కడ జరిగిన భాషోద్యమాలు, రాజకీయ ఉద్యమాలు, ప్రజా ఆకాంక్షమేరకు ఆంధ్రరాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ను ఏర్పాటు చేసింది.అయితే, ఉమ్మడి రాష్ట్రంలో "పెద్దమనుషుల ఒప్పందం" లోని రక్షణలు అమలు జరగకపోవడం.. విద్యా, ఉద్యోగ, ఉపాధిలో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతున్నందున 1969 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది.ఈ ఉద్యమంలో దాదాపు 300 మందికి పైగా తెలంగాణ బిడ్డలు అమరులయ్యారు.తొలిదశ ఉద్యమములో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రొ. జయశంకర్, జలగం వెంగళ రావు, టి.ఎన్. సదా లక్ష్మి, మదన్ మోహన్, మర్రి చెన్నా రెడ్డి మొదలైన ఉద్యమకారులతో కలిసి తొలిదశ ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. ఇది ఇందిరాగాంధీ ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థ వంటి హామీలతో శాంతించింది.అయితే, అందరికీ సమానంగా అవకాశాలను అందించాలనే దృఢనిశ్చయంతో ఏర్పాటు చేసిన జోనల్ వ్యవస్థ తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కాంక్షను తీర్చలేదు, అన్యాయాలను ఆపలేకపోవడంతో.. తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రారంభం అయ్యింది. తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఏ.సి.) నాయకత్వంలో తెలంగాణ విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు, తీవ్ర ఉద్యమం చేశారు..తెలంగాణ ఉద్యమంలో మన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కాసోజు శ్రీకాంతాచారితో పాటు ఎందరో నవయువకులు ప్రాణాలు ఆత్మబలిదానాలు చేశారు.నవయువకుల త్యాగాలకు చెలించిపోయి.. ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కేబినేట్ లో మంత్రిగా ఉన్న నేను మంత్రి పదవికి రాజీనామా చేసిన సంగతి మీ మదిలో ఉన్నదే.అంతేకాదు.. ప్రజా క్షేత్రంలో దిగి 11 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్షకు దిగిన విషయం మీ కళ్లముందు ఉన్నదే. ఒకవైపు ప్రజలు, కార్మికులు, కర్షకులు, పార్లమెంట్ లో తెలంగాణ ఎంపీలు ఉధృతంగా పోరాటం చేస్తుంటే.. మరో వైపు మన ఉద్యోగులు తమ ఉద్యోగాలను ఫణంగా పెట్టి 42 రోజుల పాటు సకలజనుల సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరికి నా నమస్సులు.దీంతో శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ బిడ్డల త్యాగాలను, పోరాటాలను చూసి చలించిపోయి 2014 జూన్, 2 వ తేదీన "తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం" ఏర్పాటు చేయడం జరిగింది.ఈ తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత అమరులదే. అమరులత్యాగం వెలకట్టలేనిది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిపిన మహోద్యమంలో అమరులైన తెలంగాణ బిడ్డలందరికి నివాళులు అర్పిస్తున్నాను. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని మన ప్రజా ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల పట్ల మిక్కిలి గౌరవాన్ని ప్రకటిస్తున్నది.ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కోఠి మహిళా విశ్వ విద్యాలయానికి "చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం" గా నామకరణం చేశాం .అలాగే హ్యాండ్ లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం.అంతేకాదు, మన ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నది.ప్రభుత్వ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త ఉద్యోగకల్పన కోసం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించడం జరిగింది.రాష్ట్ర మహిళలలందరికీ మహాలక్ష్మి పథకం కింద ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించాం.ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచాం.మహాలక్ష్మి పథకం కింద నిరుపేదలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నాము.పేదవారి ఆత్మగౌరవ ప్రతీకలైన ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించుకుని గృహ ప్రవేశాలు కూడా చేసుకుంటున్నాం.నిరుపేదలకు గృహజ్యోతి పథకం క్రింద నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం.చరిత్ర కనీవిని ఎరుగని రీతిలో ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం.ఇందులో మన నల్గొండ జిల్లాలో 2 లక్షల 33 వేల 981 మంది రైతులకు 2044.83 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. రుణమాఫీలో నా నల్గొండ జిల్లాకు అత్యధిక లబ్ధిజరగడం నాకు ఎంతో సంతోషం కలిగిస్తున్నది.రాబోయే రోజుల్లో మరింత కష్టపడి నల్గొండ జిల్లా రైతులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.ఇవేకాదు, ప్రజా గాయకుడు గద్దర్ గారి పేరిట సినీ అవార్డులు ఏర్పాటు అవార్డులు ఇచ్చాం.అందెశ్రీ రాసిన "జయ జయ హే తెలంగాణ" ను రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నాం. తెలంగాణ తల్లి రూపానికి రాజ ముద్ర వేసుకున్నాం. రాష్ట్ర సచివాలయం నుంచి కలెక్టరేట్ల దాకా తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేస్తున్నాం.బహుజన ప్రజా రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని అధికారికంగా నిర్వహించుకున్నాం.మహిళలకే పూర్తి అధికారం ఇస్తూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశాం. మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యము అందులో భాగంగానే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా %ూాదీజ% నల్లగొండ నందు 1.2 ఎకరాల్లో రూ. 5 కోట్లతో మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిని స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తారు.ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగినది. నల్లగొండ లో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. మిగిలిన (5) నియోజకవర్గాలలో నిర్మాణ పనులు టెండర్ దశలో ఉన్నాయి. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించి నిరుపేదలకు మెరుగైన విద్యను అందిస్తాం.2004 సంవత్సరంలో 1900 కోట్ల అంచనా వ్యయంతో అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ని ఒప్పించి %ూాదీజ% కి శంకుస్థాపన చేయించాను. 2004 నుండి 2014 వరకు 70శాతం పనులు పూర్తయితే 2014 తర్వాత వచ్చిన ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టింది. ఇలా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న %ూాదీజ% టన్నెల్ నిర్మాణ పనులు మన ప్రజా ప్రభుత్వం ఏర్పాడ్డాక మళ్ళీ ప్రారంభించుకోవడం జరిగినది. ఇటీవల దూరదృష్టావశాత్తు జరిగిన ప్రమాదం వల్ల పనులు మళ్లీ ఆగిపోవడం జరిగింది. ఆగిన లైనింగ్ పనులు తిరిగి ప్రారంభించి 2027 డిసెంబర్ వరకు పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నాను.అంతేకాదు, బ్రాహ్మణ వెల్లంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు %ఃబఎజూ ఎశీబంవ% మరియు రిజర్వాయర్ పనులు భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహకారంతో పూర్తి చేసి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా, ప్రారంభించుకున్నాం.%ూవీ=ా% కాలువలో లైనింగ్ లేకపోవడం వల్ల నీరు నిలువకపోగా, చివర చివరి అయకట్టుకు సకాలంలో నీరందడం లకష్టమవుతోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు, %ూవీ=%ఎస్ఎల్బిసి కాలువకు 110 కిలోమీటర్ల పొడవున లైనింగ్ పనులు చేయడానికి రూ.442 కోట్ల నిధులతో, ప్రభుత్వ ఉత్తర్వు నెం.80, తేదీ 30.04.2025 ప్రకారం మంజూరు చేసుకున్నాం, టెండర్లు కూడా పిలిచాము త్వరలో పనులు ప్రారంభిస్తాము.ఈ ప్రాజెక్టు ద్వారా 4 నియోజక వర్గాలకు, 7 మండలాలకు, 94 గ్రామాలకు సాగు నీరు మరియు 107 గ్రామాలకు త్రాగునీరు అందుతుంది. అదేవిధంగా ఈ ప్రాజెక్టు క్రింద 10 వేల 100 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి తీసుకురావడమే కాకుండా 17 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో నీరు నింపడం జరిగింది.మన ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ శుద్ధీకరణ త్వరగా పూర్తి చేసుకొని గోదావరి జలాలను మూసి ద్వారా మన జిల్లాకు తీసుకువచ్చి సాగునీరు మరియు తాగు నీరు అందించడానికి ధృడసంకల్పంతో ఉన్నాం. ఇకపోతే, 5 ఎకరాలలో 20 కోట్ల రూపాయలతో నల్లగొండ నందు నర్సింగ్ కళాశాలను మరియు నల్లగొండ పట్టణంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను నిర్మించుకుంటున్నాం.జిల్లాకు విశ్వ విద్యాలయం ఉండాలని నేను ఎంతో పట్టుబట్టి సాదించిన మహాత్మగాంధీ యునివర్సిటిలో నాగడ్డ మట్టి బిడ్డలు ఇవాళ గోల్డ్ మెడల్స్,డిగ్రీ పట్టాలు అందుకుంటుంటే ఎంతో గర్వకారణంగా అనిపిస్తుంది. మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయం అన్నేపర్తి వద్ద 5 కోట్ల రూపాయలతో న్యాయవిద్యా కళాశాల మరియు 6 కోట్ల రూపాయలతో బి. ఫార్మసీ కళాశాల ఏర్పాటు చేసి 2026-2027 నుండి కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చేలా కృషి చేశాను. అదే విధంగా రెండు అకడమిక్ బిల్డింగ్స్ కోసం 60 కోట్లతో నిర్మించేందుకు ఆర్ అండ్ బి శాఖ తరుపున టెండర్లు పిలిచాం.మన పట్టణంలో భారీ లారీలు తిరగడం వల్ల ప్రమాదాలు జరిగి, ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నాం. దీనికి పరిష్కారంగా, రూ.596 కోట్ల వ్యయంతో నల్గొండ %దీఎజుఖం% రోడ్‌ను నిర్మించేందుకు పనులు ప్రారంభించాం. రైతులకు మెరుగైన భూపరిహారం అందిస్తూ ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తున్నాం.6000 మంది విద్యార్థులతో ఉన్న సెయింట్ అల్ఫోన్స్ పాఠశాలల్లో, విద్యార్థుల భద్రత కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను ఇటివలే ప్రారంభించుకున్నాం.అలాగే, ఎల్బీ నగర్ నుండి హయత్‌నగర్ వరకు 5.5 కిలోమీటర్ల పొడవుతో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇందులో ఒకటి రహదారి, మరొకటి మెట్రో రైలు వెళ్ళే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నాం. అంతేకాదు, రాష్ట్ర భవిష్యత్తుకు సూపర్ గేమ్ ఛేంజర్ అయిన (రీజినల్ రింగ్ రోడ్డు) నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి.ఇటివల నేను ఢిల్లీ వెళ్లి పలు రోడ్లు, బ్రిడ్జిలు కావాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్రమంత్రి నితిన్ గడ్కరి గారికి వినతులు ఇచ్చాను. రెండు రోజుల క్రితమే రాష్ట్ర రహదారులు, పలు కారిడార్ల నిర్మాణం కోసం కేంద్రం %జ=×ఖీ% కింద 868 కోట్లు మంజూరు చేయడం పట్ల రోడ్లు భవనాల శాఖ మంత్రిగా సంతోషిస్తున్నాను. అంతేకాదు, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 8 లేన్ల నిర్మాణం, వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్టుకు అనుమతులు రావడం నాకు మిక్కిలి సంతోషం కలిగించింది.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికి అందేలా నల్లగొండ జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న గౌరవ పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు , జిల్లా కలెక్టర్ శ ఇలా త్రిపాఠి , సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ , జిల్లా అధికార యంత్రాంగం, పాత్రికేయ మిత్రులకు పేరు పేరున శుభాభివందనాలు తెలియజేస్తున్నాను....

## జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్ కు విశేష స్పందన..



నిజామాబాదు ,లోకల్ గైడ్ : నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో వెల్ నెస్ హాస్పిటల్ సౌజన్యంతో బుధవారం జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికివిశేష స్పందన లభించింది.ప్రెస్ క్లబ్ హాల్ లో నిర్వహించిన శిబిరం వెల్ నెస్ హాస్పిటల్ వైద్య బృందం జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.గుండె వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం, యురాలజీ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ , జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించారు. బీపీ,షుగర్, ఈసీజీ2డీ ఈకో పరీక్షలు నిర్వహించారు. ఇట్టి ఉచిత హెల్త్ క్యాంప్ కు సుమారు 150 మందిజర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాల సభ్యులు హాజర య్యారు. నిజామాబాదు నగర స్థానిక జర్నలిస్టులు పలువురు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పరీక్షించి ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు , వైద్య పరమైన పలు సూచనలు చేశారు . వైద్య శిరంలో పాల్గొన్న వెల్నెస్ హాస్పిటల్ వైద్య బృందం , సిబ్బందిని ప్రెస్ క్లబ్ పక్షాన సన్మానించి కృత్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నిజామాబాదు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, భైర శేఖర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి మండే మోహన్, పలువురు సీనియర్ జర్నలిస్టులు , ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విమోచనం పేరుతో బిజెపి సభలు పెట్టడం ప్రజలను మోసం చేయడమే

### సాయిధ పోరాటం నడిపింది త్యాగాలు చేసింది కమ్యూనిస్టులే . ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్) భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటం నడిపింది.. ప్రాణ త్యాగాలు అర్పించింది కమ్యూనిస్టులేనని పోరాటానికి సంబంధం లేని బీజేపీ సభలు పెట్టి ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం విమర్శించారు. సాయుధ పోరాటం వారోత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం మగ్దుమ్ భవన్ లో లో జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంతో 4వేల మంది అమరుల త్యాగాలతో ఎరుపెక్కింది ఈనెల అన్నారు. ఈ పోరాటం ఒక మహోజ్వల చరిత్ర అని సాయుధ పోరాటం లో పాల్గొన్న సమరయోధులకు పింఛన్లను ఇవ్వకుండా నిలిపివేసి సాయిధ పోరాటాన్ని అవమానపరిచిన బిజెపి నేడు విమోచనం పేరుతో సభలు పెట్టడం ఎనుక ఏ కుట్ర దాగిందో ప్రజలకు అర్థమవుతుందన్నారు. భూస్వాములు జాగిర్దారులు దొరలకు వ్యతిరేకంగా సాగిన పోరాటానికి మతం పులిమి హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని ఈ పోరాటంలో అసువులు బాసిన షేక్ బందగి, మగ్దూమ్ మోహినుద్దీన్, షోయబులోకాన్ ల త్యాగలకు బిజెపి ఏమి సమాధానాలు చెపుతుందని ప్రశ్నించారు.. సాయిధ పోరాట చరిత్రని పాఠ్యాంశంలో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను ప్రజాపరిపాలన దినోత్సవం కాకుండా సాయుధ పోరాట దినాన్ని అధికారికంగా నిర్వహించాలని ఈసందర్భంగా కోరారు. సిపిఐ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు మల్లేపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట రాచరికం భూస్వామి వ్యవస్థ మతోన్మాదంపై ఏకకాలంలో సాగిన ఉమ్మడి సమరమని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి భారతదేశ చరిత్రలో అపురూపమైన స్థానం దక్కిందన్నారు.నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో పాత్ర లేని బిజెపి తెలంగాణ విలీన దినోత్సవం పై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బిజెపి చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్య పెట్టేందుకేనని వాటిని తిప్పి కొట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రావణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి,సహాయ కార్యదర్శి వి లెనిన్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య,ముండ్ల ముత్యాలు,దోటి పాండరి, కోమటిరెడ్డి ప్రధుమ్నరెడ్డి, యూసుఫ్, వీరయ్య వేంకటయ్య, ఆర్ ఎస్ రాములు, విజయరెడ్డి, మాస్జిద్, కటకల్ల విజయ, దేవేందర్, డి ఎస్ చారీ, రామ చారి, కౌంసల్య తదితరులు పాల్గొన్నారు

## వాహనాల రూపకల్పన, తయారీపై శిక్షణ

-గీతంలో ముగిసిన మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వాహనాల రూపకల్పన (డిజైన్), తయారీలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డిపి) గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో విజయవంతం గా ముగిసింది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న ప్రారంభమైన ఈ కార్యక్రమం 17వ తేదీతో ముగిసింది. ఫ్యూజన్ 360 (ఆటోడెస్క్ 3డీ క్యాడ్ సాధనం) యొక్క అధునాతన లక్షణాలపై కేంద్రీకరించి, హైదరాబాద్ లోని డిజైన్ ల్యాబ్స్ నుంచి ఆటోడెస్క్ ఫ్యూజన్ శిక్షకుడు అజయ్ కుమార్ రెడ్డి ప్రధాన వక్తగా శిక్షణ ఇచ్చారు.మూడు రోజుల పాటు అసెంబ్లీ పరిమితులు, ఈవెంట్ సిమ్యులేషన్స్,




స్ట్రక్చరల్ బక్లింగ్, థర్మల్ స్ట్రెస్ లు, జనరేటివ్ డిజైన్, త్రీడీ ప్రింటింగ్, యానిమేషన్, రెండరింగ్, పిఎల్ఎం, పిడిఎం కాన్సెప్టులు, సర్ఫేస్ మోడలింగ్ వంటి విభిన్న మాడ్యూళ్లలో అధ్యాపకు లకు లోతైన అవగాహన కల్పించారు. ప్రతి సెషన్ ప్రశ్నోత్తరాలతో ముగియగా, పాల్గొన్న అధ్యాపకులు సాఫ్ట్‌వేర్‌తో ఆచరణాత్మక అనుభవం పొందారు.కార్యక్రమం గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి పర్యవేక్షణలో, సీనియర్ అధ్యాపకుడు ప్రొఫెసర్ పున్నా ఈశ్వరయ్య సమన్వయంతో నిర్వహించబడింది. ముగింపు ఉత్సవంలో పాల్గొన్న అధ్యాపకులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. అధ్యాపకులు ఈ కార్యక్రమం సమయోచి తంగా, స్ఫూర్తిదాయకంగా సాగిందని, వాహన రూపకల్పన, తయారీలో తాజా సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకునే అవకాశం లభించిందని అభిప్రాయపడ్డారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం జాతీయ పతాక ఆవిష్కరణ, రక్తదాన శిబిరం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆమె పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నర్సింహా రెడ్డి, పవన్ డి, సీనియర్ నాయకులు రాములు, బీజేవైఎం అధ్యక్షుడు ప్రవీణ్, రాష్ట్ర నాయకులు నరేన్, జిల్లా కార్యదర్శులు భూమయ్య, శంషాబాద్ రాజు, మండల అధ్యక్షులు వాసు, విజయ్, ఆదిత్యతో పాటు ఇతర మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బండ రామేశ్వర్ పల్లి రోడ్డు పరిశీలన



కామారెడ్డి,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన రోడ్లను రోడ్ల పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ పరిశీలించారు . సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పిఆర్ రోడ్డు నుండి కామారెడ్డి జిల్లా చుక్కాపూర్ - మాచారెడ్డి పిడబ్ల్యుడి రోడ్డు వరకు గల బండ రామేశ్వరంపల్లి రోడ్డు మారమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో



బుధవారం పరిశీలించారు . ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన తేగిపోయిన రోడ్లు మరమ్మత్తు అనంతరం త్వరగా పూర్తి చేయించి ప్రజల రవాణా కోసం ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని అన్నారు . అట్టి నిదులతో చేపట్టిన ఈ రోడ్డు మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయించవలసిందిగా పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమములో ఇఇ పంచాయతీరాజ్ దుర్గాప్రసాద్, పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈ దోమకొండ స్వామి, ఏఈఈ లు సంజయ్, తేజస్విని పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి స్వయంగా రక్తదానం చేయగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్ఫూర్తిదాయకంగా నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాఎం కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ సబ్కా వికాస్ అనే నినాదంతో



దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు." అన్నారు."మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం" అని తెలిపారు..

## మియాపూర్ లో గోశాలను కూల్చిన హైడ్రా

-మండి పడుతున్న హిందూధర్మిక సంస్థలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డైనమిక్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఒక గోశాలను బుధవారం ఉదయం హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాలనీలోని ఎమినిటీస్ స్థలంలో ఏర్పాటు చేసిన ఓ గోశాలను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని హైడ్రా అధికారులు కూల్చివేసినట్లు కాలనీవాసులు తెలిపారు. హైడ్రా వ్యవహారాన్ని పలు హిందూ ధార్మిక సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఓవైసీ సోదరులు చెరువు నడిబొడ్డున కళాశాల నిర్మించుకొని దందా చేస్తుంటే బీరాలు పలికిన హైడ్రా కమిషనర్ గోమాతలు ఆశ్రయం పొందుతున్న కేంద్రాలను కూల్చివేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయ మార్గాలు చూపకుండా నిర్మాణాలు కూల్చివేయడం అమానుషమని అన్నారు. దేవాలయాన్ని ఆనుకొని ఏర్పాటైన గోశాలను ఎలా కూలుస్తారని, రోడ్డున పడ్డ గోమాతల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. మరో వర్గం వారి వ్యాపార కేంద్రాలను వదిలేసిన హైడ్రా



హిందువుల ఆధ్యాత్మిక కేంద్రాలను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. గోశాలల విషయంలో హైడ్రా పునరాలోచించుకోవాలని ఇతవు పలికారు.

## ప్రధానమంత్రి మోదీ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పండ్ల పంపిణీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గడ్డపోతారు మున్సిపాలిటీ పరిధిలో వావిలాల లక్ష్మీపతి గూడెం హైస్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగరావు, జిన్నారం మండల బీజేపీ అధ్యక్షులు కొత్తకాపు జగన్ రెడ్డి హాజరయ్యారు. అదే విధంగా నాయకులు వంగెటి రాజిరెడ్డి, పూడూరి సుధాకర్ మాణిక్యం, రమణా సింగ్, మద్దూరి రాజు, సుధాకర్ గౌడ్,



కొరివి దేవేందర్, పటేల్ బాలయ్య, అగ్రారం శంకర్, బండి వెంకటేష్, వడ్ల సత్యనారాయణ, ఆకాష్ కొండరాజు, బుక్క బిక్షపతి, ఈ రాజు, గడ్డం ఆంజనేయులు, పాతూరి లక్ష్మణరావు, సంతోష్ యాదవ్, నర్సింగరావు, అగ్రహారం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## హుడా కాలనీలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న..బోయిని మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): నిజాం నిరంకుశ పాలన నుంచి స్వాతంత్ర్యం సాధించిన చారిత్రక సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ, సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ ప్రత్యేకంగా పాల్గొని నాయకులు, కార్యకర్తలు, స్థానికులతో కలిసి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారు తెలంగాణ విమోచన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించి, జాతీయ జెండా కింద అందరూ ఏకమై దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

-జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లిలో ప్రజా పాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్, జిహెచ్ఎంసి సిబ్బంది కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, రాష్ట్ర ప్రజా పాలన పట్ల నిబద్ధతను పునరుద్ఘాటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వ యంత్రాంగం కట్టుబడి ఉందని జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన దిశగా ప్రభుత్వం అనేక కీలక పథకాలను అమలు చేస్తోంది. ప్రతి పౌరుని ఇంటికీ ఈ పథకాలు చేరేలా ప్రతి ఉద్యోగి కృషి చేయాలి అని అన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలు అర్థం చేసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధికారులు తమ విభాగాల పనితీరును, ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు.ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సిబ్బంది ప్రజాసేవలో నిజాయితీ, సమర్థత, వేగం అనే మూడు విలువలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉద్యోగ సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందచేసిన నీలం మధు ముదిరాజ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అందచేశారు. బుధవారం చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ 6వ వార్డులోని రెడ్డి లక్ష్మణ్ రావు 60 వేల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తుంది అని ఈ పథకం కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ సుజాత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా టీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రమావత్ రవీంద్ర కుమార్ శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి , మాజీ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి లతో కలిసి జాతీయ సమైక్యత దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ గావించి ఘనంగా.. సమైక్యతా దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్ మాట్లాడుతూ... షేక్ బందగి ,దొడ్డి కొమరయ్య, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, రావి నారాయణరెడ్డి.. లాంటి ఎందరో గొప్ప నాయకుల.. తెలంగాణ సాయిధ పోరాటాల ద్వారా.. మరెందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా... రాచరిక వ్యవస్థనుండి.. ప్రజాస్వామ్యం వైపు నడిపించిన గొప్ప రోజని... వారి స్ఫూర్తితోనే.. తొలిదశ,.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మలిదశ ఉద్యమం.. ఉవ్వెత్తిన ఎగసి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు .. నేడు కాంగ్రెస్ పార్టీ మళ్లీ నియంత పాలనతో.. ముందుకెళుతుందని... ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని అన్నారు . బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్.. నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, జి వెంకటేశ్వర్లు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ ఆర్.ఓ.. మాలే శరణ్య రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్.. బక్క పిచ్చయ్య, మైనం శ్రీనివాస్ కాంచనపల్లి రవీందర్రావు కొండూరి సత్యనారాయణ కనగల్ సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి, మాజీ ఎంపీపీ కరీం పాషా,



మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు.. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి.. మాజీ కౌన్సిలర్లు, మారగొని గణేష్, రావుల శ్రీనివాసరెడ్డి, జమాల్ ఖాద్రి, దండంపెల్లి సత్తయ్య గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పల్లె రంజిత్ కుమార్, అశోక్ కందుల లక్ష్మయ్య, బదుపుల శంకర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి ఊట్కూరు సందీప్ రెడ్డి అలుగుబెల్లి వెంకట్ రెడ్డి గుండెబోయిన జంగయ్య కోట్ల జయపాల్ రెడ్డి కన్నెబోయిన నగేష్, తిప్పర్తి మహిళా అధ్యక్షురాలు కొంద్ర స్వరూప, కంచర్ల విజయ రెడ్డి,దొడ్డి రమేష్ కుందూరు ప్రవీణ్ కుమార్ వింజమూరు లక్ష్మణ్ తగుళ్ళ శీను, కొత్తపల్లి పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## నల్లగొండ టిడిపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విలీన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మాజీ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో మెంబెర్, జాతీయప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు హాజరై నల్గొండ పార్లమెంట్ కన్వీనర్ శ్రీ కసిరెడ్డి శేఖర్ రెడ్డి లు కలిసి జాతీయ జెండా, రాష్ట్ర పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జెండా లు ఎగుర వేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ బక్కని నర్సింహులు గారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా పోరాటాల గడ్డ భూమి కోసం భుక్తి కోసం సాయుధ పోరాటం జరిగిన అనంతరం 1981 అక్టోబర్ 21 వ తేదీన రక్షిత కౌలుదారు సిస్టం క్రమబద్ధీకరణ ఐన తరువాత సాయుధ పోరాటం ఆగిపోయింది. బీమ్ రెడ్డి నర్సింహా రెడ్డి గారు మొదలు తుపాకీ పట్టిన ఆయన ఈ రక్షిత కౌలుదారు సిస్టం అమలవుతున్నా సందర్భంగా తన భూమిని పేదలకు పంచిపెట్టారు. 1951 ఏప్రిల్ 15 న రామనవమి రోజున ఆచార్య వినోబా హైదరాబాద్ వచ్చి సర్వోదయ సమ్మేళనంలో పాల్గొని నల్గొండ, వరంగల్ లో జరుగుతున్న సాయుధ పోరాటంలో మిత్రత్వంతో సమస్యల పరిష్కారం చేసుకోవాలని పాదయాత్ర చేపట్టి పూసల పోచంపల్లిలో సమావేశం నిర్వహించడంతో కొంతమంది దళితులు మాకు భూమి లేదు బతకడం కష్టంగా ఉంది అనడంతో కొంతమంది పెద్దలను అడుగగా వెదిరె రామచంద్ర రెడ్డి గారు తన సొంత 100 ఎకరాల భూమిని దానం ఇవ్వడం జరిగిందన్నారు.



సుమారు 2 నెలల్లో 10 వేల ఎకరాలు భూమి దానం రావడం జరిగిందన్నారు. దానికి ఆనాడు రెవెన్యూ, విద్యాశాఖ మంత్రిగా ఉన్న బూర్గుల రామకృష్ణ రావు గారు ఇతర నాయకులూ కూడా ఈ భూదానోద్యమానికి సహకరించినారు. ఈవిధం లక్షల ఎకరాలు పేదల కోసం దానం చేసారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు , వినోబా చేసిన ఈ సత్కార్యాన్ని రాబోయే తరాలకు అందజేయాలని 1996 సెప్టెంబర్ 11న భూదాన్ పోచంపల్లి లో భూమిని దానం చేసిన వెదిరె రామచంద్ర రెడ్డికి అదేవిధంగా ఆచార్య వినోబా 101 వ జయంతి సందర్భంగా ఇద్దరికి కూడా కౌస్య విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు రెండున్నర కోట్ల రూపాయలతో టూరిజమ్ సెంటర్నుచంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అదేవిధంగా వ్యసాయం కుంటుపడిపోకుండా ప్రతి కుటుంబం నుండి చదువుకున్నవారైనా సరే పాడి, పంటలను ప్రోత్సహించాలన్నారు. లేకుంటే మనం ఇసుక తిని బ్రతికే రోజులు వస్తాయన్నారు. తెలంగాణ విలీన జరిగిన తరువాతనే భూ పోరాటాల ఫలితంగా భూదానోద్యమం పేదలకు భూ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జిలు మువ్వా అరుణ్ కుమార్, ఎల్. వి.యాదవ్, వస్కుల కృష్ణయ్య, నాతల రాంరెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, మండవ వెంకటేశ్వర్లు, నాయకులూ ముత్తినేని సైదేశ్వర్ రావు, బయ్యా నారాయణ, మాన్య నాయక్, జడ రాములు, కూరెళ్ల విజయ్ కుమార్, ఆకునూరి సత్యనారాయణ, గుండు వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ, తేలు అన్న రవి, వాసు, గోగుల నాగరాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోది 75 వ జన్మదినం సందర్భంగా రక్త దాన కార్యక్రమం

### భారతీయ జనతాపార్టీ జడ్చర్ల పట్టణ ఆధ్వర్యంలో 100 మంది కి పైగా రక్తదానం.




జడ్చర్ల సెప్టెంబర్ 17 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోది జన్మదిన వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలలో భాగంగా జడ్చర్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు సిగ్నల్ గడ్డ దగ్గర రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వందమంది కి పైగా రక్తదానం చేశారు.రక్తదానం తో అనేక మంది ప్రాణాలు రక్షించ బడుతాయని ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.రక్తదాన శిబిరం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బిజెపి నాయకులు మరియు నిర్వాహకులు ధన్యావాదాలు తెలియజేశారు.సేవాదర్మం సమాజం పట్ల బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోది సేవా తత్వాన్ని ప్రజలకు చెరవేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు. స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కెట్ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభ జయప్రదం చేయండి.

### ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నెల 27వ తేదీన నిజామాబాద్ లో జరుగుతున్న మార్కెట్ హమాలి కార్మికుల రాష్ట్ర మహాసభ ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. బుధవారం కొండమల్లేపల్లి మార్కెట్ యార్డ్ లో జరిగిన



హమాలి కార్మికుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ హమాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లో పనిచేసే దడువాయి చాట స్వీపర్ హామాలి కార్మికులకు ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని కోరారు కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చి నల్ల చట్టాల వల్ల వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టాల్లో కూరుకపోతుందని పెట్టుబడుదారులు మార్కెట్ను శాసిస్తూ రైతుకు తీరని దుఃఖాన్ని మిగిలుస్తున్నారని ఆరోపించారు దడువాయి కార్మికులు మార్కెట్లో రైతుకు ప్రభుత్వానికి మధ్యన వారధిగా ఉంటూ ఎగుమతి దిగుమతి చేస్తూ చాలీచాలని కూలీతో జీవితం కొనసాగిస్తున్నారని అన్నారు. మార్కెట్ లలో చాలామంది మహిళలు పనిచేస్తున్నారని వారికి రక్షణ చట్టాలు కల్పించాలని ,కోరారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హామాలి కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతు పండించిన పంటల కు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయ మార్కెట్ల ద్వారానే విక్రయాలు జరిగేలా చూడాలని కోరారు. మార్కెట్లో విక్రయాలు జరగకపోవడం వల్ల కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. మార్కెట్ హామాలి కార్మికుల సమస్యల చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర మహాసభలో నిర్ణయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు ఆర్.బాలు, నాను, చందర్, నరసింహ, బాషా, సైదయ్య, బద్రు, శంకర్ వెంకటయ్య, ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ.



జడ్చర్ల సెప్టెంబర్ 17 (లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్రం లోని ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జడ్చర్ల పట్టణం లోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్ కోనేటి పుష్పలత. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కోనేటి పుష్పలత రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి. కౌన్సిలర్ కుమ్మరి రాజు. ఉమా శంకర్ గౌడ్.సతీశ్ కుమార్.రహీం.సుంకసారి రమేష్.కౌన్సిలర్స్ సభ్యులు మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి వంద పడకల ఆసుపత్రి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లు, రోగులు,రోగుల బంధువులతో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.హాస్పిటల్ కి ప్రతిరోజూ వస్తున్న ఓపీలు,రెఫరల్ కేసులు,ప్రతి నెలలో జరుగుతున్న గర్భిణీ ప్రసూతి వివరాలు తదితర వాటిపై హాస్పిటల్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకోవడం జరిగింది.అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో పాల్గొని ఆసుపత్రి అభివృద్ధి చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సదుపాయాల కల్పనకై 5.31 కోట్లు మంజూరికై ప్రతిపాదనలు పంపామని తెలిపారు.త్వరలో 100 పడకల ఆసుపత్రినీ అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,తహశీల్దార్ నాగయ్య,మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ విజయలక్ష్మి,ఆసుపత్రి సూపరింటెండెంట్ విష్ణు వర్ధన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మండల అధ్యక్షులు కృష్ణా రెడ్డి,ఖదీర్, సర్వర్ పాషా,మహ్మద్ ఇబ్రహీం, శ్రీనివాస్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధన కోసం బీసీ సేన పోరాడుతుంది.

### జిల్లేడు చౌదరిగూడెం మండల బీసీ సేన అధ్యక్షులు బోయ చెన్నయ్య. గాలిగూడెంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం.:బీసీల హక్కుల సాధన కోసం బిసి సేన ముందుండి పోరాడుతుందని జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య అన్నారు.బుధవారం మండల పరిధిలోని గాలిగూడ గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం పోరాట బిసి సేన అద్వర్యంలో కార్యక్రమాలను చేపడుతుందని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా బీసీ సేనతో కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మాటల వరకే తప్ప ఆచరణలో ఏ మాత్రం అడుగు ముందుకు పడటం లేదని వారన్నారు. ఎంతోమంది నాయకులకు రాజకీయ భవిష్యత్తును కల్పించిన బీసీలు వారికి కావాల్సిన హక్కులను కల్పించడంలో వెనుకంజ వేస్తున్నారని బీసీలుగా మనమందరం ఐక్య మత్యంగా బిసి సేనతో మన హక్కులను సాధించుకునేందుకు కలిసి పోరాడుదామని మండల అధ్యక్షులుబోయ చెన్నయ్య పిలుపునిచ్చారు. అనంతరం గాలి గూడ గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ కమిటీ అధ్యక్షునిగా పాశం యాదగిరి, ఉపాధ్యక్షునిగా సంఘన్న, జంబుల పెద్ద వెంకటయ్య ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారి పాశం తిరుపతయ్య,కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకల వెంకటేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో బిసి సేన మండల అధ్యక్షులు బోయ చెన్నయ్య, మేకల వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు, మండల మహిళా బీసీ సేన అధ్యక్షురాలు ప్యాట జయశ్రీ, మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, రాఘవేందర్ ,చౌదరి గూడ గ్రామ బిసి సేన అధ్యక్షులు పుర్ర రాజు, గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన నాయకులు చురుగ్గా పనిచేస్తున్నారు

### నియోజకవర్గం బీసీ సేన నాయకులు కత్తి చంద్రశేఖర అప్ప



( లోకల్ గైడ్ షాద్ నగర్ )పార్టీలకు అతీతంగా అన్ని కార్యక్రమంలో చురుగ్గా పనిచేస్తున్న షాద్ నగర్ నియోజకవర్గం బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప, బిసి సేన నాయకులు ప్రతి ఒక్కరికి సపోర్టుగా ఉంటా అటున బిసి సేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ టౌన్ బీసీ సేన అధ్యక్షులు తంగేడుపల్లి శంకర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్,టౌన్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి గౌడ్,ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షులు స్రవంతి రాజు,15వ వార్డు అధ్యక్షులు అనురాధ, ఉపాధ్యక్షులు సింధూరం,కార్యదర్శి పుష్పమ్మ,సహాయ కార్యదర్శి పరమేశ్వరి బిసి చిన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణతో పాటు విద్యను అందించాలి

-పోషన్ బి పడాయి బి కార్యక్రమంలో సిడిపిఓ శ్రీ లక్ష్మి వెల్లడి

-అగ్గనూరు రైతు వేదికలో రెండవ రోజు శిక్షణ కార్యక్రమం

-పాల్గొన్న బషీరాబాద్, యాలాల్ మండలాల అంగన్వాడి సిబ్బంది




లోకల్ గైడ్/ బషీరాబాద్:అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషణతో పాటు విద్యను అందించాలని సిడిపిఓ శ్రీలక్ష్మి అన్నారు. యాలల్ మండల పరిధిలోని అగ్గనూరు రైతు వేదికలో బుధవారము బషీరాబాద్, యాలల్ మండలాల అంగన్వాడి సిబ్బందికి పోషన్ బి పడాయిబి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీలక్ష్మి పాల్గొని పలు అంశాల పైన అవగాహన కల్పించారు. నవజాత శిశువుల సంరక్షణ గురించి వివరించారు. అదేవిధంగా బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించి బరువు పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాదు పిల్లలకు, గర్భిణులకు వ్యాధి నిరోధక టీకలు తప్పనిసరిగా వేయించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా అంగన్వాడి పాఠశాలలోని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దాంతో పాటు ఇప్పటికప్పుడు పిల్లల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలు అందిస్తూ అందిస్తూ ఉండాలని సూచించారు.పిల్లల శారీరకంగా, మానసికంగా సమగ్ర అభివృద్ధి చందే విధంగా అందరూ టీచర్స్ కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్, యాలల్ మండలాల ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి, మీనాక్షి ఆయా మండలాల పరిధిలోని అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో -ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేడు ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, పారదర్శకంగా పాలన కొనసాగించడమే ప్రజాపాలన దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పోలీసులు ప్రజలకు చేరువవుతూ సేవలు అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డాక్టర్ గజారావు భూపాల్ తో పాటు డీసీపీలు, ఎడీసీపీలు, ఏసీపీలు, ఇన్స్ పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్ పెక్టర్లు, మంత్రిత్వ సిబ్బంది, అంతా దేశభక్తి నినాదాలతో, ఉత్సాహభరితంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో తమ పాత్రను మరింత బలోపేతం చేస్తామని, నేర నియంత్రణతో పాటు సాంకేతికతను వినియోగించి సమాజ శ్రేయస్సు కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పోలీస్ కమిషనరేట్ ప్రాంగణం దేశభక్తి వాతావరణంతో కళకళలాడింది. అధికారులంతా ప్రజా పాలన పట్ల నిబద్ధతతో కొనసాగుతామని ప్రతిజ్ఞ చేశారు.

## పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి .

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇలా త్రిపాఠి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్). పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ మండలం, దోమలపల్లి లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తనిఖీ చేశారు.కాగా దోమలపల్లికి 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు కాగా, 56 ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గిరిధర్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అయితే ఈ 56 ఇళ్లలో పూర్తి అయిన ఇళ్లకు తక్షణమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశాలు జారీ చేశారు.నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .



## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



లక్షెట్టిపేట :లోకల్ గైడ్:లక్షెట్టిపేట, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండా ఎగురవేసి వందనము చేశారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, ఏంపీడీఓ కార్యాలయంలో ఏం పీ డీ ఓ సరోజ, మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ విజయ్ కుమార్,సబ్ రిజస్ట్రార్ కార్యాలయం లో సబ్ రిజిస్ట్రార్ సాయి కుమార్, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏ ఓ శ్రీకాంత్, ఐసీడీఎస్ లో సీడీపీఓ రేష్మ తో పాటు పలు కార్యాలయాలలో అధికారులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపడుతూ అన్ని వర్గాలకు పథకాలు అందేలా చేస్తోందని తెలిపారు. ఏం పీ డీ ఓ సరోజ మాట్లాడుతూ మండలంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజురైనట్లు వివరించారు. ఇంకా రాబోయే రోజుల్లో పేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని వెల్లడించారు. అదే విధంగా మున్సిపల్ కమీషనర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛ లక్షెట్టిపేట కు కట్టుబడి పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## రక్తదానం చేద్దం. ప్రాణదాతలు అవుదాం

**నరేంద్ర మోదీ 75 వ పుట్టిన రోజు సందర్భంగా రక్త దాన శిబిరంబీజేపీ పార్టీ నిర్వహించిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు రక్తదానంమోదీ కోసం రక్తమే కాదు ప్రాణాలు ఇవ్వడానికైన సిద్ధమే"ఎంకనోళ్ల వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



లోకల్ గైడ్ షాద్ నగర్:భారతప్రదానీ నరేంద్రమోది 75 వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం షాద్ నగర్ పట్టణంలోనీ ఏబీ కాంప్లెక్స్ లో షాద్ నగర్ టౌన్ మరియు ఫరూక్ నగర్ మండలం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరం లో బీజేపీ నేతలు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం చాలా సంతోషకరమని అందులో ఉడతా భక్తిగా తను కూడా రక్త దానం చేయడం తన పూర్వజన్మ సుకృతం అని బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్ పేర్కొన్నారుఎంకనోళ్ల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ 75 వ పుట్టినరోజు సందర్భంగా వారి సేవ భావానికి వారి దాతృతానికి వారికి ఈ దేశం పై ఉన్న ప్రేమ అకుంఠత దీక్షకు ప్రతిఫలంగా రక్తదానం చేయడం చాలా చిన్న విషయం అని ఎన్నో సందర్భాలలో రక్త దానం చేయడం జరిగిందని కానీ ఈ రోజు నరేంద్ర మోదీ పుట్టిన సందర్భంగా రక్తదానం చేయడం చాలా ప్రత్యేకమైంది అని ఆయనకోసం రక్తమే కాదు ప్రాణాలు ఇచ్చిన తక్కువే అని ఆయనకు సేవ చేసుకొనే భాగ్యం ఈ విదంగా వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.నరేంద్ర మోదీ మరో శివాజీ, మరో సుభాష్ చంద్రబోస్,ఆయన ఈ దేశంలో పుట్టడం భారతావని చేసుకున్న అదృష్టం ఇలాంటి మనిషి మల్ల పుట్టాడు అని ఆయన ఉండగా ఈ దేశాని కి ఎలాంటి ముప్పు వుండదని,ప్రత్యర్థుల గుండెల్లో వణుకుపుట్టించే కర్మయోగి ఈ దేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన యోధుడు నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు.ఆ మహనీయుని కోసం ఎంతచెప్పినా తక్కువే ఆడంబరాలకు పోకుండా తన కన్న తల్లి అంత్యక్రియలు అనుకున్న సమయంలో పూర్తిచేసి వెంటనే అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న మకుటం లేని మనిషి నరేంద్ర మోదీ,ప్రధానిగా ఒక్క రోజు సెలవు తీసుకోకుండా నిరంతరం ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తున్న మహోన్నత మైన వ్యక్తి నరేంద్ర మోదీ దేశ హితమే తన ధ్యేయంగా దేశ ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తున్న ప్రధాని మోదీ ఆయురారోగ్యాలతో ఈ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనీ వారికి మరొక్క సారి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, షేరీ విష్ణువర్ధన్ రెడ్డి,పిట్టల సురేష్,భూషణ్ పాల్గొన్నరు.



# నిరంతర ప్రజా సేవకుడు, షాద్ నగర్ భవిష్యత్తు రవీందర్ యాదవ్

కొందుర్గులో ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు

వై.రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న పార్టీ శ్రేణులు



( లోకల్ గైడ్ కొందుర్గ్ )లలలబీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు కొందుర్గు మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రవీందర్ యాదవ్ ఉన్నత పదవులు పొంది ప్రజా సంక్షేమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. రాజకీయ నాయకుడిగా ఆయన పోషించే పాత్ర ఆదర్శనీయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రాజ రామేశ్వర్ రెడ్డి, దర్గా రామచంద్రయ్య, రెడ్డి నర్సింలు, గోపాల్, మాణయ్య, రాములు, అబ్దుల్ కలాం, యాదగిరి, శంకర్, లక్ష్మణ్, యాదయ్య, శ్రీకాంత్, వేణు, సచిన్, మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# షాద్ నగర్ సర్కార్ దావఖానలో అభిమాన నేత రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తన అభిమాన నాయకుడి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే బుధవారం పట్టణంలోని సర్కార్ దావఖాన ఆవరణలో మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్ కట్ చేసి రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ప్రజాసేవే తమ లక్ష్యమని రీతిలో, నైతిక విలువలను పాటిస్తూ రాజకీయాలలో వై. రవీందర్ యాదవ్ రానున్న రోజుల్లో గొప్ప పదవులు అనుభవించాలని ఈ సందర్భంగా పార్టీ నేతలు ఆకాంక్షించారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు, పార్టీ నేతలకు అండగా నిలుస్తున్న వై. రవీందర్ యాదవ్ కు మరో మరో మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, నాయకులు వీరేశం గుప్తా, లక్ష్మణ్ నాయక్, రవి యాదవ్, జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, సుజీవన్, బిశ్వ రామకృష్ణ, చిన్న యాదగిరి, నందిగామ శ్రీనివాస్, రాములు, మహేష్, బాలరాజ్, శివ శంకర్, రమేష్, నరేష్, కృష్ణయ్య, రాజు తదితరులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తుల కోసం అధికారులు చొరవ.

- దాతల సహాయంతో రహదారి పై గుంతల పూడ్చివేత.
- హర్షం వ్యక్తం చేస్తున్నా వాహనదారులు.



లోకల్ గైడ్/ తాండూర్: తాండూర్-సంగారెడ్డి ప్రధాన రహదారి మార్గమధ్యలో, ఘాజిపూర్ హై లెవెల్ బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు మండల అధికారులు ముందుకు వచ్చారు. గత నాలుగు నెలల నుంచి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రహదారులు పూర్తిగా అధ్వానంగా తయారయ్యాయి. ముఖ్యంగా తాండూర్- పెద్దేముల్ వెళ్లే రహదారి గుంతలు పడడంతో వాహనదారులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇట్టి విషయాన్ని గమనించిన పెద్దేముల్ మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎస్సై వేణు కుమార్, ఇరువురు దాతలు.. అజం ఖాన్, గౌస్, ప్రకాశ్ రేడ్డి,సహాయంతో రహదారి పైన ఏర్పడిన గుంతలను కంకర సాయంతో పూడ్చివేశారు. ఇదిలా ఉంటే,దెబ్బతిన్న రహదారులు ప్రజలకు పెద్ద తలనొప్పిగా మారాయి. గుంతలతో నిండిన రహదారులపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు స్వయంగా ముందడుగు వేసి రహదారి మరమ్మత్తు పనులు చేపట్టారు.ప్రజల సమస్యలను గమనించిన అధికారులు, మండలంలోని పలువురు వ్యాపారులను పిలిపించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించగా. గుంటలు పూడ్చడం, రోడ్లను బాగుచేయడం కోసం వాళ్లు తమ దగ్గర ఉన్న వాహనాల సహాయంతో, రోడ్ల పైన ఉన్న గుంతలను బాగు చేశారు. ఈ నేపథ్యంలో,అధికారుల ఈ చొరవపై స్థానిక ప్రజలు, వాహనదారులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఎంఈఓ నర్సింగ్ రావు, ఎస్సై వేణు కుమార్, వ్యాపారస్తులు ఆజం ఖాన్, గౌస్, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున కేశంపేట తహసిల్దార్ ఆజాం అలీ

మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట:కేశంపేట మండల కేంద్రంలో విధులు నిర్వహించిన తహసీల్దార్ అజాం అలీనీ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారి తహసిల్దార్ ఆజాం అలీ అని అన్నారు.. రెవిన్యూ సమస్యల పరిష్కారంలో విశేషమైన సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో సెప్టెంబర్ 17,జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు

జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

హాజరైన మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జాతీయ సమైక్యతా దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా తెలంగాణ భవన్ లో జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజుని,కొంతమంది దీనిని విమోచనమని,విలీనం అని అన్నా,వేలాది మంది ఆనాటి రాచరిక వ్యవస్థపై పోరాటం చేసి ప్రాణాలు అర్పించారు. ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నాం.తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ.ఆనాటి సాయుధ రైతాంగ పోరాటం నుంచి మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమం,ఆ తర్వాత జరిగిన కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమం... అన్నింటినీ తెలంగాణ చూసింది.చాకలి ఐలమ్మ, షేక్ బందగి, రావి నారాయణరెడ్డి వంటి అద్భుతమైన అమరవీరులను ఈ తెలంగాణ కన్నది.తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటాం.గ్రూప్-1 విద్యార్థులు తమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆకాంక్షలు వ్యక్తపరచుకోవడానికి రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంతో దాడి చేసింది. ఒకవైపు రైతన్నలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఒలింపిక్స్ గురించి మాట్లాడుతున్నది. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పైన భారత రాష్ట్ర సమితి పోరాడుతూనే ఉంటుంది.ఈ రోజును సమైక్య దినోత్సవంగా జరుపుకుందాం.ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు



మరోసారి పోరాటం చేయవలసిన అవసరం ఉన్నది.ఈ జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలలోఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాల అరికట్టేందుకు కృషి చేయాలి.

## జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణీ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ( లోకల్ గైడ్). జిల్లాలో మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషీ చేయాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి కేవీ కృష్ణవేణీ అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ - పడాయి బీ కార్యక్రమంపై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం టీఎన్జీఎస్ భవన్లో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తమ సర్వేలో ఉండే మహిళలపై ప్రత్యేక దృషి పెట్టాలన్నారు. తమ సర్వేలో గర్భిణీలను త్వరగా రిజిస్ట్రేషన్ చేసి వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి ప్రసూతి అయి పిల్లలు స్కూల్కు వెళ్లేంత వరకు వారికి నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. గర్భిణిగా ఉన్నప్పుడు వారి ఆరోగ్యం, పిల్లలు వచ్చాక పిల్లల ఆరోగ్యం వారు వయస్సుకు తగిన బరువు, ఎత్తు పెరుగుతున్నారా లేదా ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. చిన్నారులకు ఆహారంతోపాటు విద్యను కూడా అందించాలని సూచించారు. చదువు పట్ల అక్షరాలను గుర్తించేలా ప్రీస్కూల్ కార్యక్రమాలు చేయించాలన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తూముల నిర్మల సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అంగన్వాడీ కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

# ఈ నెల 19 వ తేదిన పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవం



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): ఈనెల 19వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం ఆడిటోరియంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం ఉపకులపతి జ్ఞాన ప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ చాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ హాజరై ఎన్ సి సి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జాతీయ డెయిరీ అభివృద్ధి బోర్డు ఆనంద్, గుజరాత్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. మీనేష్ షా లు గౌరవ అతిథులుగా హాజరై స్నాతకోత్సవ ప్రసంగాన్ని చేయనున్నరన్నారు. వెటర్నరీ విద్య, పశుసంవర్ధక పరిశోధన, విస్తరణ సేవల రంగాలలో విశ్వవిద్యాలయం సాధించిన ముఖ్యమైన విజయాలపై ప్రస%శీ%గించడం జరుగుతుందన్నారు. అదే విధంగా బోర్డు ఆఫ్ మేనేజ్మెంట్ సభ్యులు, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, పూర్వ ఉపకులపతులు, పశువైద్య విభాగంలో నిష్ణాతులు పాల్గొననున్నారని తెలిపారు. అదేవిధముగా డా. ఎ. శరత్ చంద్ర రిజిస్ట్రార్, డా. ఎం. ఉదయ కుమార్ %-% డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్, డా. ఎం. కిశన్ కుమార్ %-% డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, డా. పి. జయలక్ష్మి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డా. కె. సతీష్ కుమార్ %-% డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, మీడియా, ప్రచార కమిటీ చైర్మన్ ప్రొ. డా.సి.హెచ్.సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ స్నాతకోత్సవంలో 2023 జనవరి 1 నుండి 2024 డిసెంబర్ 31 వరకు పట్టభద్రులైన మొత్తం 524 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. వీరిలో 16 మంది పీహెచ్.డి. పట్టభద్రులు , 69 మంది మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ (%వీఎూఎ%) పట్టభద్రులు, 345 మంది బాచిలర్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ అండ్ యానిమల్ హస్బెండ్రీ (%దీఎూఎ ఉాూఎ%) పట్టభద్రులు, 54 మంది బి. టెక్ (డైరీ టెక్నాలజీ) పట్టభద్రులు, 40 మంది బాచిలర్ ఆఫ్ ఫిషరీ సైన్స్ పట్టభద్రులు మరియు వివిధ విభాగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ప్రతిభావంతులైన విద్యార్థులకు 25 బంగారు పతకాల ప్రదానంతో పాటు అధ్యాపకుల కృషిని గుర్తించి రెండు విశ్వవిద్యాలయ మెరిటోరియస్ టీచర్ అవార్డులు అందజేయనున్నారు.

# రక్త దానం మహాధానం

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు మోడీ జన్మదినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం




లోకల్ గైడ్ కేశంపేట: భావి భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవ సందర్భంగా 75 మందిరక్త దానం చేశారు. కేషంపెట్ మండల కేంద్రము లో రక్త దాన శిబిరం ఏర్పాటు కేశంపేట మండల అధ్యక్షురాలు రొల్లు రాధికా గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం దేశ అభివృద్ధి కోసం 18 గంటలు పనిచేస్తున్న నికాసైన నాయకుడు దేశం కోసం సర్వం అర్పిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిచిన మహొన్నతమైన వ్యక్తి మహనీయ మోడీ కోసం రక్తా దానమే కాదు ప్రాణ త్యాగనికైన వెనుకడ బొమ్మ అన్ని తెలిపారు.షాద్నగర్ అసెంబ్లీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సేవ పక్వాడ్ మండల ఇంచార్జ్ అందే బాబన్నపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మండల సేవా పక్వాడ్ కన్వీనర్ కొక్కళ్ళ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు.ఈ కార్రయమంలో కంచుకోట మహేష్, పసులా నరసింహా సొప్పరి నరసింహా , పల్లె అంజయ్య, రఘురామ్ గౌడ్ , నరేందర్ రెడ్డి,ఉదయ్ కుమార్, తిరుపతి,నరసింహా, ఐల్లయ,నరసింహా, యుగెందర్, పవన్ కుమార్ రెడ్డి,మరియురాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల పదాధికారులు శక్తీ కేంద్ర ఇన్చార్జి లు మరియు ప్రభరీలు జిల్లా నాయకులు బూత్ అద్యక్షులు పాల్గొన్నరు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం.

## - జాతీయ జెండా ఆవిష్కరించిన తహసీల్దార్.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలో వివిధ కార్యాలయాల ముందు ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా తహసిల్దార్ కార్యాలయం ఎదుట,జాతీయ పతాకాన్ని తాహసిల్దార్ వెంకటేశ్వర ప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ క్రమంలో ఒకరికొకరు మిఠాయిలు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అధికారులు... వెంకటేష్ ప్రసాద్, డిటి శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, ఎంఈఓ నర్సింగ్ రావు, రతన్ సింగ్, ఏపీఎం నర్సింలు,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలపై జరుగుతున్న కుట్రలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్డుకోవాలి.

గిరిజన తెగల మధ్య చిచ్చు రేపుతున్న వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి.



జడ్చర్ల సెప్టెంబర్ 17( లోకల్ గైడ్):జడ్చర్ల పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా అఖిలపక్ష లంబాడ నాయకుల ఆధ్వర్యంలో గిరిజన తెగల మధ్య చిచ్చు రేపుతూ ఎస్టి జాబితా నుండి ల ం బా డా ల న ు తొ ల గి ం చా ల ని . మోసపూరిత కుట్ర పన్నుతున్న దుర్మార్గులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం బాపూరావు మాజీ ఎంపీ. తెల్ల వెంకటరావు ఎమ్మెల్యే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ సోయం బాబూరావు తెల్ల వెంకటరావు లను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని. లంబాడీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నాయకులను పార్టీలను ఉపేక్షించేది లేదని హెచ్చరిస్తూ లంబాడీలపై జరుగుతున్న కుట్రలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అడ్డుకోవాలని. గిరిజన తెగల మధ్య చిచ్చు రేపుతున్న వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉపతహసిల్దార్ కి మెమోరాండం అందజేయడం జరిగింది. ఇదే అంశంపై ఈనెల సెప్టెంబర్ 19 వ తేదీన జడ్చర్ల నియోజకవర్గ అఖిల పక్ష లంబాడా నాయకుల ఆధ్వర్యంలో.జడ్చర్ల సిగ్నల్ గడ్డ తహసిల్ దార్ కార్యాలయం ఎదురుగా నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగును. కావున జడ్చర్ల లంబాడా నాయకులు.ఉద్యోగులు. ఉపాద్యాయులు.విద్యార్థులు.మహిళలు.యావత్ లంబాడీలు పెద్ద ఎత్తున పాల్గొని జాతి ఐక్యతను చాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వద్త్యావత్ రమేష్ నాయక్. మాజీ ఎంపీపీ లక్ష్మీ శంకర్ నాయక్. జి వి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గోపాల్ నాయక్. బి ఆర్ ఎస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్. మాజీ డిప్యూటీ సర్పంచ్ పాండు నాయక్. నారాయణ. శ్రీకాంత్ నాయక్. శంకర్. మరియు మేఘావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో స్వశక్తి పరివార్ అభిమాన మెగా హెల్త్ క్యాంప్

- ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగ వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త శిబిరం

వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



వికారాబాద్ ప్రతినిధి (లోకల్ గైడ్).భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన రక్త శిబిరం నిర్వహించబడింది. జెండా ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి స్వయంగా రక్తదానం చేయగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్ఫూర్తిదాయకంగా నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రధాని మోడీ భారతదేశ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. సబ్కా సాథ్ సబ్కా వికాస్ అనే నినాదంతో దేశ ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు అవకాశాలు, కృషి చేసి కృషివేత్తలకు మద్దతు %-% ప్రతి రంగంలో అపూర్వమైన మార్పులు తీసుకొచ్చారు. స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా భారతదేశాన్ని ప్రపంచంలో ముందంజలో నిలిపారు.” అన్నారు.“మోడీ దృష్టి, దృఢ సంకల్పం వల్లే నేడు భారతదేశం ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అవతరించింది. ఆయన నాయకత్వంలో దేశం సాధించిన విజయాలు ప్రతి భారతీయుడికి గర్వకారణం. మేము కూడా మోడీ ఆశయాలను అనుసరించి ప్రజాసేవలో కొనసాగుతాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఉపాధ్యక్షులు గడిగె శివరాజ్, రాములు, జిల్లా సెక్రెటరీ ఎర్రోళ్ల లక్ష్మయ్య, సోషల్ మీడియా ఇన్చార్జి టి రాఘవేందర్, మీడియా కన్వీనర్ టి మోహన్ రెడ్డి రైల్వే బోర్డు మెంబర్ గౌడుగు సుధాకర్ ప్రవీణ్ రెడ్డి, హనుమంత్ రెడ్డి ట్రెజరర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణిత పాఠ్యాంశం భాగంలో పాఠశాల స్థల వైశాల్యము లెక్కించిన ఉపాధ్యాయులు.



నిర్మల్ : లోకల్ గైడ్ : జామితీయ పటాల వైశాల్యాలు ' అనే గణిత పాఠ్యాంశం బోధనలలో భాగంగా భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి. గోపాల్ రెడ్డి పాఠశాల స్థల వైశాల్యమును విద్యార్థులచే లెక్కించారు. ఇందులో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు గణిత ఉపాధ్యాయులు డి గోపాల్ రెడ్డి, గ్రామ నివాసి సర్వేయర్ 'బెన్నాయివార్ గంగారెడ్డి' సహాయంతో ప్రధానోపాధ్యాయురాలు సరిత ఆధ్వర్యంలో విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పాఠశాల స్థలము కొలితలతో సర్వ చేసి పాఠశాల స్థల వైశాల్యము కనుక్కున్నారు . ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు డి.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థులు తమ నిత్యజీవితంలో ప్లాట్లు,ఇంటి స్థలాలు ,వ్యవసాయ భూమి, పొలాల, వైశాల్యాలు కనుగొనే విధానాన్ని అవగాహన పరుచుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమములే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సాధించాలి.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). కెజిబివి,ఇంటర్మీడియట్ కళాశాలలో ఫలితాలను పెంచడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆయా పాఠశాలలు,ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను ఆదేశించారు. బుధవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కేజీ బి వి లు, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలు, అప్లిఏషన్, ఫలితాలు, ఫేస్ రికగ్నిషన్ సిస్టం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. గడిచిన 3 సంవత్సరాలలో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ కళాశాలల్లో లెక్చరర్ల కోరతను తీర్చడమే



కాకుండా, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని, అందువలన అడ్మిషన్స్ పెరిగే విధంగా ప్రిన్సిపల్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. అలాగే కొన్ని కళాశాలల్లో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ,అలాంటి కళాశాలల్లో ఫలితాలు పెంపొందించడం పై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని ఇంటర్ కళాశాలల్లో నూటికి నూరు శాతం పేస్ రికగ్నిషన్ సిస్టం కవరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.యు డైస్ పూర్తిస్థాయిలో చేయాలని, అన్ని వివరాలు ఎప్పటికప్పుడు నింపాలని అన్నారు. కాగా ప్రభుత్వ సెక్టార్ లో పనిచేసే 97 మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, మోడల్ స్కూల్ లకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ తో ఆమె సమీక్ష నిర్వహించారు. విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి విద్యను అందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అడ్మిషన్స్ తక్కువగా ఉన్నచోట అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించే చర్యలు చేపట్టాలని, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలన్నారు. తాను కేజీబీవీలు, ఇతర పాఠశాలల సందర్శన సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరుగుతున్నదని, కొన్ని పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలు లోపించినట్లు గుర్తించామని, అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. జిల్లా ఇంటర్మీడియట్ వైద్యాధికారి దశ్రు నాయక్, డీఈవో భిక్షపతి ,ఆర్సిఓ స్వప్న, బలరాం, తదితరులు మాట్లాడారు. కాగా వివిధ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్స్ ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుక

### చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చెసిన మండల బీజేపీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల : లోకల్ గైడ్ :భారతీయ జనతా పార్టీ చర్ల మండల కార్యాలయం ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా జాతీయ పతకాన్ని మండల అధ్యక్షులు నూప రమేష్ ఎగుర వేసి, వందన సమర్పణ చేశారు. అనంతరం చాక్లెట్స్, బిస్కెట్లు, స్వీట్లు అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆనాటి తెలంగాణాలో నిజాం ప్రభుత్వం, రజాకార్ల నిరంకుశ పరిపాలనలో ప్రజల పట్ల వాళ్ళు చేసిన ఆగడాల గురించి వివరించారు. త్రికుట దేవాలయం నందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేరుపై వేదమంత్రాలతో అర్చన చేయించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు



అరటి, ఆపిల్స్, దానిమ్మ పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీం, జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ, ప్రధాన కార్యదర్శి ఇర్ప సుబ్బారావు, ఎంపీటీసీ ఇంచార్జి సరియం ధర్మరాజు, మండల కార్యదర్శులు ముత్తారపు శ్రీనివాస చారి, బంధా మధు, చింతురి విశ్వనాధ్, గార రాంబాబు, కుప్పా మాధవరావు, మల్లెల ప్రశాంత్, పీ వినయ్, జీ రాంబాబు, రంజా సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాయింట్స్

వేల్పూర్ లో మీడియాతో మాట్లాడారు.

రైతులకు బస్తా యూరియా ఇప్పించలేని ఎంపీలు ఎందుకు ?

మళ్లీ చెప్పులు, పాస్ బుక్ లు లైన్ లో పెట్టే దౌర్భాగ్యం

కేసీఆర్ ముందుచూపుతో పదేళ్లలో యూరియా కొరత రాలేదు

మీడియా గోష్టిలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడి



నిజామాబాదు (ఆర్మూర్),లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరత రోజురోజుకు తీవ్రతరం అవుతుందని, నెలరోజులుగా బిఆర్ఎస్ నుంచి అన్ని వేదికల మీద ప్రభుత్వాని హెచ్చరిస్తున్నా రేవంత్ సర్కార్ కు చీమ కుట్టినట్లు కూడా లేదని బాల్కొండ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు . అయన స్వగ్రామం వేల్పూర్ లో బుధవారం విలేకర్ల గోష్టిలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి రైతులు శాపనార్థాలు పెడుతూ అన్నం లేకుండా, నిద్రాహారాలు లేక గంటల తరబడి రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారని ఆరోపించారు . చెప్పులు లైన్లో , పాస్ బుక్ లు లైన్ లో పెట్టే పరిస్థితి మళ్లీ వచ్చింది. రైతాంగం ఇబ్బంది పాలవుతున్నప్పటికీ చీమ కుట్టినట్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నిజామాబాద్, బాల్కొండ నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు. తండాల్లో నుంచి వచ్చి యూరియా తీసుకుపోవడానికి ఇబ్బందులు పడుతున్నారు . ప్రభుత్వానికి కనబడడం లేదు. బాల్కొండ మండలంలో 100 సంచులు వచ్చాయి. 10 గ్రామాలకు ఎన్ని ఇస్తావు ? మెండోరా, వేల్పూరు మండలంలో 1 వెయ్యికి 90 సంచులు వచ్చాయి. ఎట్లా పంచుతారు ? మోర్తాడ్ మండలం డోన్ పాల్ గ్రామంలో పోలీసులను పెట్టీ టోకెన్లు పంపినీ చేశారు. ఎప్పుడైన ఇలా జరిగిందా ? అని ప్రశ్నించారు . తోర్తి గ్రామంలో కూడా ఇదే కష్టాలు ఉన్నాయి. ఇక ఢిల్లీకి మూటలు పంపడం తప్ప వేరే ధ్యాస లేదని , కమీషన్లు దండుకోవడం మీదనే కాంగ్రెస్ పాలకులు దృష్టి పెట్టారని విమర్శించారు . రాష్ట్ర ప్రజల, రైతుల కష్టాలు మాత్రం పట్టవా అని అన్నారు . రాష్ట్ర వ్యవసాయానికి ఎంత యూరియా అవసరం వుండే ? ముందే లెక్కలు తీసి కేంద్రానికి పంపించాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్టు కేంద్రం రాష్ట్రానికి యూరియా పంపించాలి. కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేక రైతులకు అవస్థలు ఎదురవుతున్నాయని అన్నారు . యూరియా కొరతలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యారని అన్నారు . రాష్ట్రం నుంచి కాంగ్రెస్, బీజేపీ లకు 16 మంది ఎంపీలు ఉన్నారు. రైతులు ఇంత ఇబ్బంది పడితే ఎంపీలు ఏమి చేస్తున్నారు ? ప్రజలకు ఉపయోగపడని మీ పదవులు ఎందుకు ? అని ప్రశ్నించారు . కాంగ్రెస్, బీజేపీ నిర్వాకం వల్ల రైతులు రోడ్డున పడ్డారు. రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే నిజామాబాదు ఎంపీ అరవింద్ ఎక్కడికి వెళ్లాడు ? పెద్ద మాటలు, అడ్డగోలుగా తిట్టే అరవింద్ రాష్ట్రానికి యూరియా ఎందుకు తెప్పించడం లేదని అన్నారు . మోడీ దగ్గర చాలా విలువ, పలుకుబడి ఉందని చెప్పే నిజామాబాద్ ఎంపి అరవింద్ ఎందుకు మాట్లాడడం లేదు ? బీజేపీ 8 మంది ఎంపీలు ఉన్నా ప్రయోజనం లేదని అన్నారు . వెంటనే ప్రధాని మోదీ దగ్గరికి వెళ్ళి యూరియా తీసుకురావాలని సూచించారు . కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు ఇలా చూడలేదు. కేసీఆర్ దూర దృష్టి రైతులకు స్వర్ణ యుగంగా విలసిల్లింది. కేసీఆర్ ముందుగానే లెక్కలు వేసి కేంద్రానికి మంత్రుల బృందాన్ని పంపి యూరియా తెప్పించే వారు. పనికి మాలిన యుద్ధం వలన యూరియా కొరత వచ్చిందని సిగ్గులేని మాటలు ఓ ఎంపీ మాట్లాడుతున్నాదాని హెద్దేవా చేశారు . యూరియా కొరత ఇలాగే కొనసాగితే రైతులు తిరగబడితే ఎంపీలు రాజీనామా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు . యూరియా బస్తా ఇప్పించలేని అసమర్థ పాలకులు. మోడిని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ఎంపీలకు ఎందుకు లేదు. బడే భాయ్ కు కోపం వస్తుందా ? చోటే భాయ్ కి ఇబ్బంది కలుగుతదనా ? కాంగ్రెస్ ఎంపీలు యూరియా కోసం కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడంలేదు ? ప్రజలకు మేలు చేయని మీ ఎంపీ పదవులు ఎందుకు ? రాజీనామాలు చేయండి. మోడీ దగ్గర పలుకుబడి ఉంటే బిజెపి ఎంపీ అరవింద్ ఢిల్లీకి వెళ్లి నిజామాబాద్ కు సరిపడా యూరియా తీసుకురావాలని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు 75 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం అయితే 72 వేల యూరియా వచ్చిందని అధికారులు చెపుతున్నారు. మరి వచ్చిన యూరియా ఎటు వెళ్ళింది ? కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్ కు వెళ్ళిందా? రైతులు స్టాక్ పెట్టుకుంటున్నారు అని కాంగ్రెస్ నేతలు, అధికారులు అంటున్నారు. రైతు ఏమైనా యూరియా తింటాడా ? అబద్ధాల లెక్కలు చెప్పుతూ, యూరియా సరఫరా చేసే సత్తా లేక , యూరియా తెప్పించే తెలివిలేక కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు అవగాహన లేక రైతులు రోడ్డుపైన పడ్డ దుస్థితి నెలకొందని అన్నారు . ఒక్కసారి కూడా రైతులకు కేసీఆర్ పాలనలో యూరియా కోసం లైన్ కట్టే దుస్థితి రాలేదని గుర్తు చేశారు . రైతుకు యూరియా బస్తా ఇవ్వలేని అసమర్థ ఎంపీలు రాజీనామా చేయాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు .

# ప్రభుత్వ ఆసుపత్రిలో స్వస్థ నారి పరివార్ అభిమాన యోగ హెల్త్ క్యాంప్

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పై ఆరోగ్యం పైన జాగ్రత్తలు తీసుకోవాలి

- ఉచిత మెగా హెల్త్ క్యాంపులో 534 మంది మెదలకు స్కానింగ్ నిర్వహించాలి

- ఆరు నెలలకు లేదా సంవత్సరమునకు ఒకేసారి వైద్యులను సంప్రదించాలి

- అవసరమైన పరీక్షలు ఉచితం మందులు ఉచితం

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళల ఆరోగ్య పరిరక్షణ కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వికారాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపు ను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గౌరవ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించడం జరిగినది.వివిధ విభాగాల వారీగా ఏర్పరిచిన వైద్యుల దగ్గరికి వెళ్లి అక్కడ అందిస్తున్న సేవలు గురించి తెలుసుకున్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము మరియు 12 రోజులపాటు జిల్లాలో అమలు జరిగే విధానం గురించి వివరించారు.అనంతరం గౌరవ స్పీకర్ గారు మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక ఆరోగ్య క్యాంపులు నిర్వహించడం చాలా మంచి నిర్ణయం అని, మహిళలు వారి యొక్క కుటుంబ సభ్యులు మరియు పిల్లల బాగోగులు చూస్తూ తమ సొంత ఆరోగ్యం పట్ల ప్రత్యేక సిద్ధవహిస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యం పట్ల అంత జాగ్రత్త వహించరని వారి కొరకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల మహిళలందరూ కూడా వారి ఆరోగ్య విషయంలో ఏ మాత్రం అజాగ్రత్త వహించకుండా ప్రతి ఆరు నెలలకు లేదా సంవత్సరమునకు ఒకసారి వైద్యులను సంప్రదించి వారి సూచనల మేరకు అన్ని రకాల పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారు క్యాంపు నిర్వహణ మరియు ఏర్పాట్లు చాలా బాగా చేశారని ప్రశంసించారు. ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో 534 మంది మహిళలకు స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది రక్త దానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యేలు శ్రీ రామ్మోహన్ రెడ్డి గారు, శ్రీ మనోహర్ రెడ్డి గారు, కలెక్టర్ ప్రతీక్ జైన్, పోలీస్ సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ సుధీర్ ,ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ , మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ రవీంద్ర యాదవ్, శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు , వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ అధికారులు , సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సృజనాత్మక శక్తితో నూతన ఆవిష్కరణలు చేసే సమాజ

### నిర్మాణ కర్తలు విశ్వకర్మలు.

### రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).విశ్వకర్మ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూతమ సృజనాత్మక శక్తి తో నూతన ఆవిష్కరణలు చేసేసమాజ నిర్మాణ కర్తలు విశ్వకర్మలు అని మంత్రి కొనియాడారు. విశ్వ కర్మ జన్మదినం సందర్భంగా సమాజ హితం కోరుతూ నిర్వహిస్తున్న యజ్ఞ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విశ్వ కర్మ కార్పొరేషన్ కోసం క్యాబినేట్ మంత్రిగా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంచి విద్య తోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని ప్రజా ప్రభుత్వం అందుకు కృషి చేస్తోందని అన్నారు.నిరుపేద విశ్వకర్మ కుటుంబాలకు చెందిన మెడిసిన్,ఫార్మా,ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థులకు బాసటగా ఉంటానని, ఫీజు కట్టలేని స్థితిలో ఉన్న వారికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తామని భరోసా కల్పించారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిజమైన అర్హులను గుర్తించి వారి వివరాలు తనకు అందజేయాలని విశ్వ కర్మ కమిటీ సభ్యులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూరెల్లవెంకటేశ్వర్లు, కార్యదర్శి కాసోజు శంకరాచారి, కోశాధికారి రాగి పని విష్ణుమూర్తి. విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు కొల్లూరు సత్యనారాయణ సంతోష్ కుమార్ చారి వేణు కుమార్ శివకుమార్ నవీన్ కుమార్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ ప్రజా ఉద్యమాలతో రాష్ట్రానికి విముక్తి



కామారెడ్డి ,లోకల్ గైడ్ : దేశానికి స్వాతంత్రం సిద్ధించినా అప్పట్లో నిజాం రాష్ట్రం భారత పాలనలో కలడానికి రైతాంగ ప్రజా ఉద్యమాల పోరాటం ,సైనిక చర్యల వల్ల రాష్ట్రానికి విముక్తి కల్గిందని రాష్ట్ర వ్యవసాయ ,రైతు కమిషన్ చైర్మన్ ఎం .కోదండ రెడ్డి పేర్కొన్నారు . తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . కామారెడ్డి పట్టణంలో తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం కలెక్టరేట్ లో పోలీసు వందనం స్వీకరించి , జాతీయ పతాకావిష్కరణ గావించారు . ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నిజాం నిరంకుశ రాజరిక పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలు అనుభవించిన బాధలనుండి తెలంగాణ సాయుధ పోరాటం మరియు ఇతర ప్రజా ఉద్యమాల ద్వారా విముక్తి పొంది 17 సెప్టెంబర్ 1948లో పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని అన్నారు . తెలంగాణ ప్రజలు పొందిన స్వేచ్ఛ స్వాతంత్రం తీరు వివరించారు . రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎంతో ఆదర్శంగా ఉన్నాయన్నారు . కామారెడ్డి జిల్లాలో అమలు అవుతున్న వివిధ పథకాలు గురించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు తెలంగాణ వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ (లోకల్ బాడీస్) చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మీరు విలీనం చేసుకున్న ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడరు.... ఎమ్మెల్యే నాయిని...?

### కాళేశ్వరం అవినీతిపై మాట్లాడనివారు కడియం గురించి మాట్లాడుతున్నారు

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):బీఆర్ఎస్ నేతల తీరు సిగ్గుచేటు,కాళేశ్వరం అవినీతి పై మాట్లాడని బీఆర్ఎస్ నాయకులు కడియం శ్రీహరి పార్టీ మార్పు గురించి మాట్లాడుతున్నారని, కాళేశ్వరం అవినీతిపైఇప్పటికీ వారు ప్రజలకు సమాధానం చెప్పలేదని కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు,శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,వరంగల్ ఎంపీ కడియం కావ్య, పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,కే ఆర్ నాగరాజు తో కలిసి మీడియాతో మాట్లాడారు. నాడు బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అభివృద్ధిలో భాగస్వామ్యం



కావాలనే ఆకాంక్షతో కొందరు కాంగ్రెస్ తో కలిసి నడుస్తున్నారన్నారు. తమ హయాంలో కట్టిన ఏళ్లనాటి ప్రాజెక్టులు చెక్కుచెదరలేదన్నారుఆరు గ్యారెంటీల అమలు కోసం తాము కృషి చేస్తుంటే మీరు ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడంలో బీఆర్ఎస్ నేతలు ఘనులన్నారు. నాడు డిప్యూటీ సీఎంగా ఉన్న డాక్టర్ రాజయ్యని పక్కనపెట్టి కడియం కి టికెట్ ఎందుకు ఇచ్చారో చెప్పాలన్నారు. రాజయ్య కి టికెట్ ఇవ్వకపోతే మాట్లాడని బీఆర్ఎస్ సిగ్గుచేటన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజవర్గ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధి చేపట్టారన్నారు. ఎన్నికలు వచ్చినా,రాకపోయినా ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు నిత్యం శ్రమిస్తున్నారన్నారు. అధికారం కోల్పోయిన తరువాత బీఆర్ఎస్ నేతలు నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కడం సత్య హరిచంద్రుల్లా మాట్లాడటం సిగ్గుచేటని పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షం కూడా ఉండాలని ప్రజలు ఎన్నుకుంటే నాటి కేసీఆర్ కనీసం ప్రతిపక్ష హొదా లేకుండా చేశారన్నారు.దళిత నాయకుడు ప్రతిపక్ష నేతగా ఉంటే ఓర్వలేని కుసంస్కారి కేసీఆర్ అని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసం లేదు అంటున్న మీరు దమ్ముంటే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు రాజీనామా చేయించి ఎన్నికల్లో గెలవాలన్నారు. తమ ప్రభుత్వంపై ప్రత్యక్షంగా పోరాడటం చేత గాక బీజేపీ పార్టీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్న మీరు విమర్శించి దిగజారవద్దన్నారు. బీఆర్ఎస్ నేతలకు దమ్ము ఉంటే మీ పార్టీ నాయకురాలు కవిత అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పాలని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. తెలంగాణ విద్యార్థుల బలిదానాల మీద పదవులు పొందిన నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. ప్రజలు పక్కన పెట్టినా కూడా సిగ్గులేకుండా ఇంకా అధికార మోహం కోసం తిప్పలు పడుతున్నారన్నారు.మూతి మీద మీసం లేని మీరు సీఎం రేవంత్ రెడ్డి మొగతనం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రజలంతా గమనించాలని, సొంత పార్టీలో సమవుజ్జి లేని వీళ్ళు మన ప్రభుత్వ పాలనపై విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టేనని అన్నారు. నాడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలు ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల రామక్రిష్ణ, పి. వెంకట్రామ్ రెడ్డి,లక్ష్మారెడ్డి,టి.విద్యాసాగర్,వెంకట్, రహీమున్నీసా, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

### రైతులకు 3వ రోజు భోజన వసతి కల్పించిన కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ : లోకల్ గైడ్ :యూరియా బస్తాల కోసం పాల్వంచ మండలం పరిధిలో ఉన్న జగన్నాథపురం గ్రామ రైతు వేదిక వద్ద ఉదయం నుండి క్యూ లైన్లో వేచి ఉన్న పాల్వంచ మండల రైతులకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ 3వ రోజు భోజన సదుపాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పాల్వంచ మండలంలోని దూర ప్రాంతాల రైతులు జగన్నాథపురం రైతు వేదిక వద్ద యూరియా కోసం ఉదయాన్నే వచ్చి క్యూ లైన్ లో సాయంత్రం వరకు వేచి ఉంటున్నారని అందుకే వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారని అన్నారు. మనకి అన్నం పెట్టే రైతుల కడుపు నింపడం చాలా సంతృప్తిగా ఉన్నదని, రైతులు తృప్తిగా భోజనం చేసి మనస్ఫూర్తిగా వారు ఆశీర్వాదాలు, దీవెనలు అందిస్తున్నారని, చాలా సంతృప్తి నిస్తుందని అన్నారు. రాబోయే రోజులలో రైతులు ఇబ్బంది పడితే వారికి భోజన సౌకర్యం అందిస్తానని తెలిపి, నిరంతరం ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, కొట్టె రాఘవేంద్ర (రవి) గంగాధరి పుల్లయ్య, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గజ్జెల రితిక్, కాంపెల్లి నవీన్, కూరెల్లి మురళి మోహన్, చిన్నకర్పన్ ప్రవీణ్, తోట సతీష్, గిద్దలూరి శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం -2025 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కమిషనరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి,ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు, ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐలు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది, పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

### విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు.

### శిల్పులు, కార్మికులే సమాజానికి పునాది.

### కార్మిక వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ.



జడ్చర్ల సెప్టెంబర్ 17 (లోకల్ గైడ్):జడ్చర్ల కేంద్రంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించ బడ్డాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి హాజరై విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ. విశ్వకర్మ. మహర్షి సృష్టి శక్తికి ప్రతిక అని. ఆయన చూపిన మార్గం నేటికీ సమాజ అభివృద్ధికి ఆదర్శమని పేర్కొన్నారు. శిల్పులు. కార్మికులు. వృత్తిదారుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వం కార్మిక వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అందుబాటులోకి రానున్నాయని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల లోని శిల్పులు. కార్మిక వర్గాల అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు. విశ్వకర్మ సంఘ నాయకులు. శిల్పులు. పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో మంత్రి తుమ్మల పర్యటన




భద్రాద్రి కొత్తగూడెం అశ్వారావుపేట : లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. అదేవిధంగా మూకమామిడి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. దమ్మపేట మండలం గండుగులపల్లి ఏఖలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి నూతనంగా నిర్మించ తలపెట్టిన కాంపౌండ్ వాల్ స్టాఫ్ రూమ్స్, బాయ్స్ హాస్టల్ అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు. అదే పాఠశాలకు అడ్వాంట కంపెనీ వారు అందించిన కంప్యూటర్ ల్యాబ్, మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ యూనిట్ ను ప్రారంభించారు.



అనంతరం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా అంగన్వాడీ టీచర్లకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా వైద్యాధికారిణి జయలక్ష్మి, జిల్లా పరిపాలన అధికారి విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీసీహెచ్ఓ రఘుబాబు, డీఈఓ బాబురావు, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, సొసైటీ చైర్మన్ యెల్లిన రాఘవరావు, రెండు మండలాల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎండబెట్ల గ్రామంలోఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది

### చెవ్వ ప్రమోద్ కుమార్.. నాగర్ కర్నూల్ టౌన్ బిజెపి అధ్యక్షులు




( లోకల్ గైడ్ ): బుధవారం నరేంద్ర మోడీ పుట్టినరోజు , మరియు తెలంగాణ విమోచన దినం ,విశ్వకర్మ జయంతి, సందర్భంగా ఎండ బెట్ల గ్రామంలో చెవ్వ కళావతమ్మ జగదీశ్వరయ్యల జ్ఞాపకార్థం వారి పేరు మీద కుమారులు ,కోడలు చెవ్వ మానస ప్రమోద్ కుమార్, వనజ శ్రీధర్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఎండబెట్ల గ్రామ వీదుల వెంట డప్పులతో నాయకులను ఆహ్వానిస్తూ పెద్ద ఉత్సవం మాదిరిగా మోడీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది.భారతీయ జనతా పార్టీ నాయకులు, చెవ్వకలావతమ్మ, జగదీశ్వరయ్య చిత్రపటాలకు పూలమాలవేసి ,కొబ్బరికాయ కొట్టడం జరిగింది.జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పరిపాలన వల్ల దేశం ఇంత గొప్ప స్థానంలో ఉందని , అనేక అభివృద్ధి పలాలు మనం అనుభవిస్తున్నామని అయన అన్నారు అనంతరం నాయకులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...విమోచన దినం నాటి అరాచకాలు అప్పటి పరిస్థితులు , దౌర్జన్యం , గురించి వివరించారు. దీనిని కాంగ్రెస్ కమ్యూనిస్ట్ పార్టీలు వక్రీకరించి మాట్లాడుతున్నారని రజాకార్ల వ్యవస్థ ఎంత విపరీతంగా ఉన్నదో నాటి పరిస్థితుల గురించి ఇంట్లో పెద్ద వారు వయసు పైబడిన వారిని అడిగి తెలుసుకోవాలని అన్నారునాగర్ కర్నూల్ టౌన్ ప్రెసిడెంట్ చెవ్వ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మోడీ చతురత ముందుచూపు వల్లే దేశం గొప్ప స్థితిలో ఉందని, ప్రపంచ దేశాలు భారతదేశ అభివృద్ధి , గొప్పతనం సంస్కృతి ,సంప్రదాయాలుగురించి చర్చిస్తున్నాయని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్ర కార్యక్రమం ఎల్లవేళలా ఉంటుందని, మహిళా సోదరీమణులకు అన్నివేళలా అండగా ఉంటానని ప్రమోద్ కుమార్ తెలియజేయడం జరిగింది. ఈ అవకాశాన్ని మహిళా సోదరీమణులు స్వయం ఉపాధి కొరకు నేర్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీపాచారి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య మాజీ జిల్లా జనరల్ సెక్రెటరీ రాజ వర్ధన్ రెడ్డి , తాడూరు మండల అధ్యక్షుడు చిల సుదర్శన్ , కిసాన్ మోర్చా జిల్లాకార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకుడు రాము, గ్రామ బూత్ అధ్యక్షుడు రాజు, బాలస్వామి ,నిరంజన్, శేఖర్, పవన్, శివ, మల్లేష్ నరేష్,, సంతోష్,అక్షయమానస ,భగవతి,చిట్టెక్క, నవిత, పావని ,భాగ్యమ్మ ,అర్చన ,శిరీష మమత, కవిత, తదితరులు పాల్గొనడం జరిగింది.

## 765 కె.వి విద్యుత్ లైన్ వెంటనే మార్పు చేయాలని రిలే నిరాహార దీక్షలు

### దీక్షలకు సంఘీభావం తెలిపిన డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 18 (కల్వకుర్తి) కడ్తాల మండల కేంద్రంలో సన్న చిన్నకార రైతుల వ్యవసాయ పొలాల నుండి బీదర్ - మహేశ్వరం 765 కే.వి విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్పు కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరుకున్నాయి. రిలే నిరాహార దీక్షలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు బాచి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా తోపాటు మరో ఐదు మంది కేశవులు, వెలగమోని పాండు యాదవ్, చేగురి రాములు, దీక్షలో కూర్చున్నారు. వీరి దీక్షకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పూలమాలలు వేసి దీక్షకు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ గత పది రోజుల నుంచి రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. వీరి దీక్షకు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,అమనగల్ మండల మాజీ జెడ్పీ టీసీ పత్య నాయక్,రైతులు కడారి రామకృష్ణ, సుధాకర్ గౌడ్, పెంటారెడ్డి, అశోక్ రెడ్డి, మహేష్ గౌడ్, మంగళపల్లి నరసింహ, దూదే రాములు, దూదే పర్వతాలు, కుమార్, జగన్, పప్పు కృష్ణ, సిద్ది గారి సురేష్, వెంకట్, రాములు గౌడ్, రమేష్ గౌడ్, శ్రీరాముడు గౌడ్, రావుల మహేష్ గౌడ్ తదితరులు మద్దతు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ లోసేవా పక్షం ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని ఆర్బీఆర్ అపార్ట్మెంట్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మియాపూర్ డివిజన్ నుండి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్కు భారీ సంఖ్యలో ప్రజలను తరలించారు. ఈ కార్యక్రమానికి బస్ కన్వీనర్గా గుండె గణేష్ ముదిరాజ్ వ్యవహరించగా, సేవా పక్షం మియాపూర్ డివిజన్ కన్వీనర్ నల్లూరి పట్టాభిరామ్, కో-కన్వీనర్లు చందు, మన్యం ఆధ్వర్యం వహించారు. ఈ వేడుకలో ఓబీసీ జిల్లా రాజ్య మల్ల నాగేశ్వర్ గౌడ్, రాఘవేంద్ర రావు, జిల్లా సెక్రటరీ మాణిక్యరావు, సీనియర్ నాయకులు విజేందర్ సింగ్, పి.నాగులు, రత్నకుమార్, ప్రభాకర్, రవీందర్ నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు జె.శ్రీనివాస్, కె. ప్రసాద్, బిజెవైఎం, ఎస్టీ, ఎస్సీ, మహిళ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం




లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 18 (కల్వకుర్తి) జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను తలకొండపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న విష్ణుమూర్తి, దుగ్గపురం పాండు,లను జ్ఞాపికలను బహుకరించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం మండల అధ్యక్షులు మకాన కిరణ్ కుమార్ మాట్లాడుతూ. అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకున్నారన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వీరి కృషి అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం మండల ఉపాధ్యక్షులు కట్టు మాల కృష్ణయ్య,కట్టు మాల విజయ్,కట్టుమాల సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ కట్టుమాల మధు,వైస్ చైర్మన్ వద్దేమోని నరసింహ,జూలపల్లి యాదయ్య,తుమ్మ రమేష్,తుమ్మ నరసింహా,తుమ్మ నితీష్,కొమిరే వంశీ,జూలపల్లి సాయి,కట్టుమాల సాయి,తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో

### -ప్రజా ఉద్యమాల నిర్మాణం..ఎంసిపిఐ(యు)




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభలో ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 1946%-1951 మధ్య కమ్యూనిస్టులు నిజాం నిరంకుశ పాలన, రజాకార్లు, భూస్వాములపై వీరోచిత పోరాటం నడిపారని, ఆ త్యాగాలతోనే మూడు వేల గ్రామాలు విముక్తి పొందాయని, 4,500 మంది అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణకు స్వేచ్ఛ లభించిందని అన్నారు.రైతాంగ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధం లేని బిజెపి, దానిని హిందూ, ముస్లింల మధ్య గొడవగా చూపించడం రాజకీయ అవగాహనలేమికి నిదర్శనమని విమర్శించారు. రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా ఉద్యమాలను నిర్మించి, ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున పోరాటాలు జరగాలని పిలుపునిచ్చారు.సభలో పోరాట వీరులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:విశ్వకర్మ జయంతిని బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. నాగర్ కర్నూల్ లోని స్థానిక బ్రహ్మంగారి దేవాలయం నందు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ఉదయం ప్రాతకాల పూజ, అభిషేకం, నవగ్రహ పూజ, విరాట్ విశ్వకర్మ భగవాన్ గాయత్రి మహా యజ్ఞం అనంతరం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కేరళ వాయిద్య బృందము మహిళల కోలాటలతో భజన లతో వైభవంగా పట్టణ పురవీధుల గుండా శోభాయమానంగా సాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవం, ఆలయ అభివృద్ధి కమిటీ, పట్టణ స్వర్ణకార కమిటీ ,పట్టణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకముందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు. విశ్వకర్మ జయంతిలోవిశ్వకర్మబంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జెడ్ పి కార్యాలయంలో పతాకావిష్కరణ



కామారెడ్డి ,లోకల్ గైడ్ :తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై ,జాతీయ పతాకావిష్కరణ గావించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం సంస్థానంలో తెలంగాణ ప్రజలు నిజాం ప్రభువులు, దొరలు, దేశ్ముకుల దోపిడీకి, దౌర్జన్యానికి గురై ఎలాంటి



స్వాతంత్రం, మానవహక్కులు లేకుండా వెట్టి చాకిరి చేస్తూ జీవించేవారని, అలాంటివారు సంఘటితమై సాయుధ పోరాటం చేసి భారతదేశ ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడం ద్వారా భారత ప్రభుత్వం స్పందించి పోలీస్ చర్య తీసుకోవడం ద్వారా నిజాం రాచరిక పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాల చేపట్టిందని అన్నారు . ఈ కార్యక్రమాలను జిల్లాలో ప్రజా ప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా చేపట్టామని అన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన భారీ వర్షాల నుండి జిల్లా ప్రజలను రక్షించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కృషి చేసిన వారందరి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ తమ హక్కులను ఉపయోగించుకుంటూ

# బాధ్యతలను విస్మరించకుండా దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలి

### రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:బుధవారం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగుర వేశారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, భారత స్వాతంత్ర్య పోరాటంలో జాతీయ నాయకులు పాల్గొని బ్రిటిష్ వారి నుండి భారత జాతిని విముక్తి చేసినప్పటికీ ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలలో మెజారిటీ సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య



సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడుతూనే ఉన్నారని సభాపతి తెలిపారు. 85 శాతం ప్రజలు మాట్లాడే స్థానిక భాషపై అణచివేత, వెట్టిచాకిరి, బానిసత్వం కొనసాగిందని మరోవైపు నిజాం ప్రైవేట్ సైన్యం మరియు రజాకార్ల దమనకాండ కొనసాగడంతో ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజలు చైతన్యం అయి సాయుధ రైతాంగా పోరాటాలు చేసి ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోయారని సభాపతి ఈ సందర్భంగా గుర్తు చేశారు.రైతులను రుణ విముక్తి చేయడానికి దేశ చరిత్రలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు.వికారాబాద్ జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తున్నట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయగా ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.నిరుపేదల ప్రతి ఒక్కరి సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని ఇందులో భాగంగా జిల్లాకు మంజూరైన 13 వేల 640 ఇళ్ళలో ఇప్పటివరకు 11 వేల 681 గృహాలు నిర్మించడానికి ఆమోదించడం జరిగిందని ఆయన అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద తెలంగాణ రాష్ట్రంలోని మహిళలందరికి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుచున్నదని అదేవిధంగా పేద కుటుంబాలకు 500 రూపాయలకే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్ ను అందించి మహిళల వంటింటి కష్టాలను దూరం చేసిందని ఆయన అన్నారు.గృహ జ్యోతి పథకం కార్యక్రమం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న మొత్తం 1 లక్ష 39 వేల 812 కుటుంబాలకు ఉచితంగా సరఫరా జరుగుతున్నదని ఆయన తెలిపారు.చేయూత పథకం ద్వారా వికారాబాద్ జిల్లాలో మొత్తం 1 లక్షా 9 వేల 283 మంది లబ్ధిదారులకు ప్రతి నెలా 27 కోట్ల 36 లక్షల రూపాయల ఆసరా పెన్షన్లు చెల్లించబడుతోందని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద జిల్లాలో 19 వేల 888 కుటుంబాలకు 11 కోట్ల 93 లక్షల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు.పేదలు కడుపునిండా, తృప్తిగా అన్నం తినాలనే మంచి మనసుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని ఇస్తున్నట్టు అదేవిధంగా పదేళ్ళ తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను ఇచ్చే కార్యక్రమం జరుగుతున్నదని ఆయన అన్నారు.ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి పది సంవత్సరాల తరువాత డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని ఆయన తెలిపారు.జిల్లాలో 235 కోట్ల రూపాయల వ్యయంతో వికారాబాద్ మెడికల్ కళాశాల, కొడంగల్ లో 125 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్నాయ ఆయన తెలిపారు.వికారాబాద్ లో నూతన జిల్లా ఆసుపత్రిని ప్రారంభించగా, పరిగి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 30 పడకల ఆస్పత్రి నుంచి 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు.2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వానిదని ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అని సభాపతి తెలిపారు.2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ - 2047 ఉంటుందని, ఇది కేవలం ప్రణాళిక కాదు ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా అభివృద్ధిలో ప్రజలు , ప్రజా ప్రతినిధులు , అధికారులను భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సభాపతి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు , తెలంగాణ సారధి కళాకారులు ఆలపించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలకు స్పీకర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, బీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ 47వ ఆవీ ర్భావ దినోత్సవ వేడుకలు.

# డిపో అధ్యక్ష, కార్యదర్శులు చింతలయ్య, వెంకటేశ్వర్లు




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్మిక సంఘం(సీఐటీయూ) 47 వ ఆవీ ర్భావ దినోత్సవ వేడుకలు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘం అయిన స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ )ఐక్య కార్యచరణతోఐక్య పోరాటాల వారధిగా సెప్టెంబర్ 16.1979న ఆవీ ర్భ వించి, కార్మిక హక్కులను సాధించి 47వ వసంతంలోకి అడిగెడుతున్న తరుణంలో రాష్ట్ర రవాణా రోడ్డు భద్రత,ఆర్టీసీ సంస్థ ప్రయోజనాలు, రిత్యా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని,విద్యుత్ బస్సులను కొనుగోలు చేసి వాటిని నిర్వహించేందుకు అవసరమైన నిధులు ప్రభుత్వాలే సంస్థకు ఇవ్వాలి అని, అదేవిధంగా ఆర్టీసీ గ్యారేజ్ లను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలి. అని గ్యారేజి ల్లో పనిచేస్తున్న కార్మికులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి. అని,విద్యుత్ బస్సుల వల్ల గ్యా రేజ్ ల్లో వేలాది కార్మికులు ఉపాధి కోల్పోయే పెను ప్రమాదం ఉన్నదని గుర్తు చేశారు. కావున ప్రభుత్వం తీసుకునే నిర్ణయం సానుకూలంగా సమన్వయంగా సంస్థ లాభాన్ని మరియు కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఉండాలని కోరారు .తక్షణమే ఆర్టీసీ సంస్థలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి అన్ని పోస్టులను రెగ్యులర్ విధానంతో నియమించాలి.అని కోరారు.(2021,2025) వేతన ఒప్పందాలు వెంటనే అమలు చేసి పెండింగ్ లో ఉన్న ఏరియర్స్ ను తక్షణమే చెల్లించాలి.అని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సంస్థ ఆస్తులను పక్కదారి పట్టించకుండా సంస్థ ప్రయోజనాల రీత్యా ఆర్టీసీ సంస్థను అభివృద్ధి లోకి తీసుకురావాలి. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సంస్థలో సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి, సిసిఎస్ లకు నిధులు ఇవ్వాలి.అని అన్నారు. అదే విధంగా ఏండ్ల కొలది నిర్వి రా మంగా పనిచేసి పదవి రీత్యా రిటైర్డ్ అయిన కార్మికులకు వారికి రావలసిన అన్ని రకాల అలవెన్స్ లను వెంటనే చెల్లించాలి అని, ఆర్టీసీ లో కారుణ్య నియామకం క్రింద(బ్రెడ్ విన్నర్ స్కీమ్, ద్వారా )ఏలిజబుల్ అయిన వారికీ సంస్థ లో ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కి, ఆర్టీసీ యాజమాన్యంకు విజ్ఞప్తి చేశారు.కార్మికులపై పెనుబారం మోపుతున్న పుటికైని కార్మికులు మొక్కవో ని దీక్ష తో పని చేస్తున్నారు. కాని వారికి అవసరమైనప్పుడు ముఖ్యంగా మహిళా కార్మికులకు సెలవులు ఇవ్వకుండా నిరాకరిస్తూ న్నారు. ఈ చర్యలను యాజమాన్యం లోని పై అధికారులు మానుకొని కార్మికుల్లో భయాందో ళ్ళ ను సృష్టించరాదనీ కోరారు .రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో యజమాన్యం కార్మికులపై ఒత్తిడి, పని భారం మోపుతు, ఇబ్బ %శీ%దులు కల్గించరాదని కోరారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల హక్కులు, వారి యొక్క ప్రయోజనాలను గుర్తించి సంస్థ లాభాల్లోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని వినమ్రతతో కోరారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకాన్ని ఆర్టీసీ కార్మికులు నిర్విరామంగా కృషి చేస్తూ, ఆటు ప్రభుత్వానికి ఇటు యజమాన్యానికి మంచి పేరుని గావించేందుకు, లాభాన్ని తీసుకొచ్చేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్నారు. తక్షణమే కార్మికుల శ్రేయస్సు దృశ్య ఆర్టీసీ లో కార్మిక సంఘాల పునరుద్ధరణ వెంటనే చేపట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిలా రామయ్య, ఆర్టీసీ కార్మికులు , యమ్, అర్జున్, దేవయ్య, ఏవి వర్ధనమ్మ, ఎండి అనిఫ్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, అధిక సంఖ్య లో డిపో కార్మికులు పాల్గొని జయ ప్రదం చేశారు.

# జనహృదయ నేత మోడీకి షాద్‌నగర్ యువత రక్తార్పణ

### 227 యూనిట్ల రక్తదానం మోడీ జన్మదినానికి షాద్‌నగర్ నుండి ప్రత్యేక బహుమతి

### రక్తదాన శిబిరాలతో మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా

### రక్తదానంతో మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్‌నగర్ కార్యకర్తలు

### పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జన హృదయ నేత, దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో రక్తదాన శిబిరాలు షాద్‌నగర్ నియోజకవర్గంలో




బీజేపీ సేవా పక్వాడ్ జిల్లా కో కన్వీనర్ పసుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నాలుగు కేంద్రాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు.కొందుర్గ్ మండలం : 75 యూనిట్లుకేశంపేట మండలం : 75 యూనిట్లు కొత్తూరు సెంటర్ : 47 యూనిట్లు షాద్‌నగర్ : 30 యూనిట్లుమొత్తం 227 యూనిట్ల రక్తదానం జరిగింది.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిలుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య,పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల ఇంచార్జ్‌లు వెంకటేష్ గుప్తా, భూపాల చారి, దేపల్లి అశోక్ గౌడ్, మనోహర్ రెడ్డి, చెంది మహేందర్ రెడ్డి, మచ్చ సుధాకర్, మున్సిపాలిటీ/మండల అధ్యక్షులు హరి భూషణ్ పటేల్, పిట్టల సురేష్, రోళ్ళ రాధిక గౌడ్, రణధీర్, అరవింద్, లక్ష్మీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కురుమయ్య, ఈసరి సత్యం, రఘురాములు గౌడ్, నాగరాజు, రఘు బోయ శంకర్, చెక్కల చెన్నయ్య, బోయ అశోక్ తదితరులు కూడా విశేషంగా సహకరించారు.మోడీ అభిమానులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ మహత్తర సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సేవా పక్వాడ్ జిల్లా కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మొత్తం 227 యూనిట్ల రక్తదానం చేయడం మా ఎంతో గర్వకారణం.మీరు దేశాన్ని నూతన శిఖరాలకు తీసుకెళ్తూ ఉన్న ఈ ప్రయాణంలో, మేము మీ ఆలోచనలతో, మీ ప్రేరణతో, మీ కృషితో ముందుకు సాగుతున్నాం. మీరు దేశానికి చేసిన సేవకు కృతజ్ఞతగా మేము చేసిన ఈ రక్తదానం, మా హృదయాల నుండి మీకు అందించే నిజమైన జన్మదిన శుభాకాంక్షలు.మోడీ గారూ, మీరు దీర్ఘాయుష్మతో ఆరోగ్యంగా ఉండి దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని మేమందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

గురువారం - 18 - సెప్టెంబర్ - 2025

# బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...



హుస్నాబాద్, సెప్టెంబర్ 17, .(లోకల్ గైడ్): భారత ప్రధాని నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం హుస్నాబాద్ లోని బీజేపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు జేవీఎస్ ఆర్, హుస్నాబాద్ పట్టణ అధ్య క్షుడు బత్తుల శంకర్ బాబు పాల్గొని రక్తం దానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ:: నల్గొండ స్వచ్ఛత హి సేవా బి పోస్టర్ ఆవిష్కరణ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నల్గొండ :: స్వచ్ఛత హి సేవా పోస్టర్ గోడ పత్రికను డిఆర్డిఒ వై శేఖర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు చేపట్టాలని. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలో పారిశుధ్య మరియు పరిసరాల శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ ప్రతి సంవత్సరం లో కనీసం 100 గంటలు ప్రతి వారం లో 2 గంటల పాటు పారిశుధ్య పనులు మరియు పరిసరాల శుభ్రంగా ఉంచాలని ప్రతి గ్రామ స్వచ్ఛత నియయం గా ఉండాలని కోరారు, అదేవిధంగా గురువారం నుండి నల్గొండ జిల్లాలోని అన్ని మండలాలలో, అన్ని గ్రామాలలో అక్టోబర్ 2 తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని డి ఆర్ డి ఓ వై శేఖర్ రెడ్డి తెలపడం జరిగింది. ఈరోజు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నల్గొండ కార్యాలయంలో సెప్టెంబర్ 17 తేదీ పురస్కరించుకొని రెండు రకాల స్వచ్ఛత హి సేవా పోస్టర్ లను ఆవిష్కరించడం జరిగింది. దీనిలో భాగంగా కార్యాలయంలో పని చేసే ప్రతి ఉద్యోగి ఇంటి పరిసరాల తో పాటు కార్యాలయ పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో అదనపు డి ఆర్ డి ఓ శ్రవణ్ కుమార్ , డి వివో. సిహెచ్. వేణు గోపాల్ రావు, ఏ పి ఓ వెంకన్న , ఎంపి . మొయినుద్దీన్ , కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ యోధుల చరిత్రను పాఠ్యాంశాలలో

## -చేర్చాలని డిమాండ్..సిపిఐ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు టి. రామకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు బీజేపీకి లేదని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటమే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను తెచ్చిపెట్టిందని, కానీ ఆ చరిత్రను పాలకులు వక్రీకరిస్తున్నారని అన్నారు.విమోచన దినోత్సవం పేరిట బీజేపీ ప్రజలను మభ్యపెడుతోందని, నైజాం వ్యతిరేక పోరాటంలో బీజేపీకి ఏమాత్రం పాత్ర లేదని విమర్శించారు. సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని, నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్యతో సహా 4,500 మంది వీరమరణం పొందగా, 10 లక్షల ఎకరాల భూమి పంచబడి, వేల గ్రామాలు విముక్తి సాధించాయని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పాఠ్యపుస్తకాలలో తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను చేర్చాలని, ట్యాంక్ బండ్ పై యోధుల విగ్రహాలను ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. అలాగే సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఆవిష్కరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, ఆ దినాన్ని ప్రజా పాలన దినోత్సవంగా జరపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు కె.చందు యాదవ్, కె.సుధాకర్, పరమేష్, ఎస్.కొండలయ్య, ఎం.వెంకటేష్, రామస్వామి, సురేఖ, వి.నారాయణ, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి:

## మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, హుస్నాబాద్,సెప్టెంబర్ 17, (లోకల్ గైడ్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో ఆయన జాతీయ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఏడాదిన్నరగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం మరింతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, సిపి అనురాధ ,ఇతర అధికారులు పాల్గొన్నారు

# రీజనల్ రింగ్ రోడ్డును వ్యతిరేకిస్తున్న మండల రైతులు



లోకల్ గైడ్ న్యూస్ సెప్టెంబర్ 18 (కల్వకుర్తి) రంగారెడ్డి జిల్లా . మాడ్గుల మండలం లోని అన్న బోయినపల్లి గ్రామ రైతులు రీజనల్ రింగ్ రోడ్డును వ్యతిరేకిస్తున్న మాడ్గుల మండల రైతులు.రీజనల్ రింగ్ రోడ్డు కొత్త అలైన్మెంట్ కు వ్యతిరేకిస్తున్న రైతులు.హైదరాబాద్- సాగర్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన బాధిత రైతులు.బాధితులకు మద్దతుగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సంఘీభావం.బీఆర్ఎస్ నేత కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు.రంగారెడ్డి జిల్లాలో ట్రిబుల్ ఆర్ రోడ్డుపై కొత్త అలైన్మెంట్ మార్చడంతో సన్నకార రైతులు ఆందోళన దిగారు కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో మాడుగుల మండలం అన్నబోయినపల్లి గ్రామ రైతులు హైదరాబాద్ సాగర్ జాతీయ రహదారిపై ధర్నాకు దిగడంతో



బిఆర్ఎస్ నేత కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మద్దతు పలకడంతో పోలీసులు జైపాల్ యాదవ్ తో సహా రైతులను అరెస్ట్ చేసి రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ కు తరలించారు అన్న బోయిన్ పల్లి రైతులు మాట్లాడుతూ గతంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలో దాదాపుగా 150 ఎకరాలు కోల్పోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ట్రిబుల్ ఆర్ రోడ్డులో పోవడంతో అన్న బోయినపల్లి గ్రామం మొత్తానికి సన్నకార రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు

# రక్తదానం మానవతా ధర్మం

## ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి"

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్: స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ నందు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉషా రాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ%-%"రక్తదానం అనేది అత్యంత పవిత్రమైన సేవ. మనిషి చేసే దానాల్లో రక్తదానం గొప్పది. ఒక్క యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదు, అది మనిషి శరీరంలో మాత్రమే ఉత్పత్తి అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలి.ప్రమాదాలు, ప్రసవాలు, పెద్ద శస్త్రచికిత్సల సమయంలో రక్తం అత్యవసరం అవుతుంది. అటువంటి సందర్భాల్లో రక్తదాతల సహాయం అనేక కుటుంబాలను ప్రాణాపాయ స్థితి నుంచి బయటకు తీస్తుంది. రక్తదానం చేయడం వల్ల రక్తం తీసుకున్నవారికే కాకుండా, ఇచ్చిన వారికి కూడా ఆరోగ్య పరమైన ప్రయోజనాలు కలుగుతాయి. రక్తప్రసరణ మెరుగుపడుతుంది, శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది.యువత ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే రక్త కొరత సమస్య శాశ్వతంగా తీరిపోతుంది. ఒక ఆరోగ్యవంతుడైన వ్యక్తి కనీసం సంవత్సరానికి రెండు సార్లు రక్తదానం చేస్తే వేలాది ప్రాణాలను రక్షించవచ్చు. రక్తదానం అనేది మనిషి నుంచి మనిషికి ఇచ్చే ఆజీవన బహుమతి. అందుకే రక్తదానం మానవతా ధర్మం అని అన్నారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ లో రక్తదాన కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా తీసుకొని, సమాజంలో రక్తదానం అవసరాన్ని విస్తృతంగా తెలియజేయాలి. ప్రతి ఇంటి నుంచి ఒక రక్తదాత ముందుకు వస్తే, మన జిల్లా మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తంలో రక్త సమస్య ఉండదు" అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డా. వెంకట్ దాస్, ఎన్.హెచ్.ఎమ్. డీపీఓ రేనయ్య, డిప్యూటీ డెమో గోపాల చారి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షణాధికారులు డా. ప్రశాంత్, డా. శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, శ్రీనివాసులు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17,జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు

## జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

## జాతీయ జెండాను ఎగురవేసిన బీఆర్ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ డాక్టర్ మెతుకు ఆనంద్



( లోకల్ గైడ్) వికారాబాద్ జిల్లా :జాతీయ సమైక్యతా దినోత్సవం సెప్టెంబర్ 17 సందర్భంగా వికారాబాద్ పార్టీ కార్యాలయంలోలో జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్ .అనంతరం బీఆర్ఎస్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి తెలంగాణ బిడ్డలు అడుగుపెట్టిన రోజుని,కొంతమంది దీనిని విమోచనమని,విలీనం అని అన్నా,వేలాది మంది ఆనాటి రాచరిక వ్యవస్థపై పోరాటం చేసి ప్రాణాలు అర్పించారు. ఆనాటి పోరాట యోధులకు, అమరవీరులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున శిరస్సు వంచి నివాళులు అర్పిస్తున్నాం.తెలంగాణ అంటేనే త్యాగాల గడ్డ, పోరాటాల అడ్డ.ఆనాటి సాయుధ రైతాంగ



పోరాటం నుంచి మొదలుకొని 1969 తెలంగాణ ఉద్యమం,ఆ తర్వాత జరిగిన మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆధ్వర్యంలోని ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమం... అన్నింటినీ తెలంగాణ చూసింది.చాకలి ఐలమ్మ, షేక్ బందగి, రావి నారాయణరెడ్డి వంటి అద్భుతమైన అమరవీరులను ఈ తెలంగాణ కన్నది.తెలంగాణలో మరోసారి సంక్షేమ, అభివృద్ధి రాజ్యం రావాలని, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామిక రాజ్యం రావాలని కేసీఆర్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటాం.గ్రూప్-1 విద్యార్థులు తమకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆకాంక్షలు వ్యక్తపరచుకోవడానికి రౌండ్ టేబుల్ సమావేశం పెట్టుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంతో దాడి చేసింది. ఒకవైపు రైతన్నలు యూరియా లేక ఇబ్బందులు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఒలింపిక్స్ గురించి మాట్లాడుతున్నది. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వం పైన భారత రాష్ట్ర సమితి పోరాడుతూనే ఉంటుంది.ఈ రోజును సమైక్య దినోత్సవంగా జరుపుకుందాం.ఆనాటి పోరాట యోధుల త్యాగాల సాక్షిగా తెలంగాణ బిడ్డలు మరోసారి పోరాటం చేయవలస అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కుమ్మరపల్లి గోపాల్ మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, సుభాన్ రెడ్డి మండల అధ్యక్షులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.



నిర్మల్ : లోకల్ గైడ్ :నర్సాపూర్ జీ మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో "స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణ, పోషకాహారం, అవగాహన కల్పన కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, దేశం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి వార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే, రోగుల అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, సూపరిండెంట్ గోపాల్ సింగ్, డా. ప్రమోద్ చంద్ర రెడ్డి, వైద్యాధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకరిస్తున్న మతోన్మాద బిజెపి

## నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం-

## సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల ప్రజల మధ్యన జరిగిన మత ఘర్షణగా చిత్రీకరించడానికి మతోన్మాద బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని నాటి చరిత్రనే పూర్తిగా వక్రీకరిస్తుందని సిపిఎం పార్టీ షాద్నగర్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్ విమర్శించినారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుల స్ఫూర్తితో మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీను నాయక్ హాజరై మాట్లాడుతూ.... ఆనాడు హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ పల్లెల్లో భూసాముల, జమీందారుల, జాగిర్దారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అన్ని వర్గాల ప్రజలు కుల మతాలకతీతంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ముందుండి ఉద్యమాన్ని నడిపి తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని తెలియజేశారు. ప్రధానంగా గ్రామాలలో భూస్వాములు, జమీందార్లు, దేశ్ముకుల దోపిడీకి అణిచివేతకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, భూస్వాముల దగ్గర ఉన్న భూములను పేదలకు పంచాలని, వెట్టి చాకిరి పోవాలని సబ్బండ జాతులతో పాటు వృత్తిదారులను ఐక్యం చేసి పోరాడిన చరిత్ర ఎర్ర జెండా ది అని అన్నారు. తెలుగు భాష అభివృద్ధి కోసం, కౌలుదారులకు రక్షణ కల్పించాలని, శిస్తును రద్దు చేయాలని ఉద్యమించిన చరిత్ర కూడా కమ్యూనిస్టులకు ఉన్నదని అన్నారు. ఆనాడు రైతాంగాన్ని దోచుకున్న భూస్వాములు, ప్రజలు పీడించినవారు దొరలు కూడా హిందువులేనని వీరికి అండగా నిలిచినా రజాకారులనేత ఖాసిం రజ్వీ ముస్లిం మతోన్మాదని, నిరంకుశ నిజాం రాజు కూడా ముస్లిమేనని హిందూ భూస్వాములు, ముస్లిం రాజు, రజాకార్లూలు కలిసి తెలంగాణ ప్రజలను పీడించడానికి దోపిడీ చేయడానికి మతం అడ్డు రాలేదని పరస్పరం బాగా సహకరించుకున్నారని తెలిపారు. వీరి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజలు మత భేదాలు పక్కనపెట్టి ఐక్యంగా తిరగబడ్డారని ఈ చరిత్రను బిజెపి తెలుసుకోవాలని అన్నారు. నాటి పోరాటంలో బలైన మమ్మద్ షేక్ బందగీ, కలం యోధుడు సోయాబుల్లాఖాన్, మఖ్దుం మోహినుద్దీన్ లాంటివారు ముస్లింలేనని తెలిపారు. నాటి పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ పాత్రలేదని ఏనాడు ఉద్యమంలో పాల్గొనలేదని చరిత్ర లేని మతోన్మాదులు చరిత్ర కలిగిన ఎర్ర జెండా పార్టీలను, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని వక్రీకరించడం చాలా దారుణమని ఈ బీజేపీ యొక్క తప్పుడు పద్ధతులను గ్రామ గ్రామాన ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ మల్లుస రాజ్యం స్ఫూర్తితో మరో మారు భూ పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్ గ్రామస్తులు తావు సింగ్ నాయక్, రవి నాయక్ రమేష్ నాయక్ గ్రామపంచాయతీ కార్మికులు రమేష్ చాప్లి తదితరులు పాల్గొన్నారు.

# స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

## పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

## సందడి చేయనున్న ఇండోనేషియా జలకన్యలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,లక్ష్మీదేవిపల్లి : లోకల్ గైడ్ :మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో స్థంభాద్రి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ సందడి మొదలైంది. అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యే ఎగ్జిబిషన్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, పూనెం శ్రీను, మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి, గౌస్ పాషా, తదితరులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆహ్లాదంతో కూడిన ఆనందానికి ఎగ్జిబిషన్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. నిత్యం పనులతో సతమతమవుతున్న వారికి కొంతసేపు ఆనందం, ఆహ్లాదం పొందాలంటే ఏమిలేవన్నారు. ఇటువంటి పరిస్థితులలో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసి అందరిని ఆనందడోలికల్లో ముంచెత్తేందుకు నడుంబిగించారన్నారు. కావలి ప్రజలు తమ పిల్లా పావలతో తరలివచ్చి ఎగ్జిబిషన్ ను తిలకించి కొంతసేపు అయినా ఆహ్లాదంతో కూడిన ఆనందాన్ని పొందాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అప్పిరెడ్డి, బాలశౌరి మాట్లాడుతు ప్రధాన నగరాల నుంచి వైవిధ్య రకాల వస్తువులు ఈ ఎగ్జిబిషన్లో కొలువు దీరా యని, దాదాపు 70కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేసి సూది నుంచి అత్యాధునిక వస్తువుల వరకు ఎగ్జిబిషన్ ని



అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈ వస్తువులను కొనడానికే కాదు చూడటానికి కూడా అధిక సంఖ్యలో జనం వస్తుంటారని ప్రజలు చూసేందుకు వీలుగా అన్ని రోజుల్లోనూ సాయంత్రం 5 గంటల నుంచి 10గంటల వరకు ఎగ్జిబిషన్ ను 50 రోజులపాటు కొనసాగిస్తున్నట్టు వారు తెలిపారు. వివిధ రకాల వస్తువులతో పాటు నోరూరించే ఆహార పదార్థాలతో పాటు ప్రత్యేక ఆకర్షణగా కాశ్మీర్ సెట్టింగ్స్ తో పాటుగా ఇండోనేషియా దేశమునుండి వచ్చిన జలకన్యలు మరో ప్రత్యేకత అన్నారు. కుటుంబంతో పాటు వచ్చిన వారు ఓ మూడు, నాలుగు గంటలు బాగా ఎంజాయ్ చేసేయొచ్చని, సరికొత్త ప్రోడక్టుల గురించి తెలుసుకొని, నచ్చినవి కొని, ఇష్టంగా తిని.. చివరకు పిల్లలతో కలిసి జైయింట్ వీల్ లాంటి సరదాలు తీర్చుకొని ఆనందంగా ఇంటికి తిరిగి రావచ్చన్నారు. ఈ ఎగ్జిబిషన్లో పిల్లలకు కావాల్సిన ఎంజాయ్మెంట్ ఓరేంజ్ ఓ రేంజ్లో ఉంటుంది. రకరకాల జాయింట్ వీళ్లలో తిరిగి, జారుడు బల్లలపై ఆడుకొని సరదా తీర్చుకుంటారు. యువతీ యువకులు, పిల్లలు, పెద్దలు కూడా వీటిపై ఆసక్తి చూపిస్తూ ఎంజాయ్ చేసే అవకాశం విశేషం. దసరా సెలవులు ఎంజాయ్ చేసేందుకు విద్యార్థులతో పాటుగా చుట్టు పక్కల వారంతా కూడా ఈ ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన సందర్శకులను ఆహ్లాదపరిచేలా ఉండబోతుంది . కాశ్మీర్ ను తలపించేల కొత్తగూడెంలో ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వినోద్, అన్వర్, షఫీ, కాంగ్రెస్ నాయకులు అఫ్సర్ ఖాన్, అయూబ్ ఖాన్, అసిఫ్, సిపిఐ నాయకులు అస్మత్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ లాంఛనాలతో

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు



జనగామ టౌన్ ( లోకల్ గైడ్ ) :-జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీసులో అధికారికంగా నిర్వహించిన విశ్వకర్మ జయంతి మహోత్సవం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విశ్వకర్మ కుల సంఘ నాయకులను ఆహ్వానించగా వారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య హాజరై విశ్వకర్మ భగవాన్ కి పూజలు చేసినారు



అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న సందర్భంగా...ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారులు, జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ , జనగామ సిఐ దామోదర్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధి రాములు ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్ కుమార్, మహిళా సంఘం అధ్యక్షురాలు మద్దోజు గంగాభవాని ఇంకా సంఘం ముఖ్య నాయకులు విశ్వకర్మ భగవానుని పూజలో పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499